# సూర్య

4th ANNIVERSARY CELEBRATIONS

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | గురువారం 27 ఫిబ్రవరి, 2025 | సంపుటి : 04 / సంచిక : 26/ పేజీలు : 8 / వెల : రూ.5/-




ఎమ్మెల్సీ ఎన్నికలు నేడే



## బూతుల పోసాని...
# పాపం పండింది

పోసాని కృష్ణమురళి.. ఆ వ్యక్తి పేరు, భాష వింటేనే సభ్యసమాజం సిగ్గుతో తలదించుకుంటుంది. ఆయన నోరు తెరిస్తే చాలు పచ్చి బూతులు డ్రైనేజిలో మురికిలా అనర్గళంగా ప్రవహిస్తూనే ఉంటాయి.

**అమరావతి:** పోసాని కృష్ణమురళి.. ఆ వ్యక్తి పేరు, భాష వింటేనే సభ్యసమాజం సిగ్గుతో తలదించుకుంటుంది. ఆయన నోరు తెరిస్తే చాలు పచ్చి బూతులు డ్రైనేజిలో మురికిలా అనర్గళంగా ప్రవహిస్తూనే ఉంటాయి. అసభ్య ..2వ పేజీలో

# ఎట్టకేలకు అంగీకరించిన వంశీ

12న తాడేపల్లి వెళ్లాను.. జగన్‌ను కలిశాను

కిడ్నాప్‌తో సంబంధం లేదని బుకాయింపు

వంశీ ఆదేశాలతోనే అపహరణ,

బెదిరింపులకు పాల్పడ్డామన్న సహనిందితులు



'ఈ నెల 12న హైదరాబాద్ నుంచి బయలుదేరి తాడేపల్లికి వచ్చాను. అక్కడ మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డిని కలిశా. తిరిగి రాత్రికి హైదరాబాద్ వెళ్లాను' అని కిడ్నాప్ కేసులో ప్రధాన నిందితుడైన మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఎట్టకేలకు అంగీకరించారు.

**అమరావతి:** 'ఈ నెల 12న హైదరాబాద్ నుంచి బయలుదేరి తాడేపల్లికి వచ్చాను. అక్కడ మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిశా. తిరిగి రాత్రికి హైదరాబాద్ వెళ్లాను' అని కిడ్నాప్ కేసులో ప్రధాన నిందితుడైన మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఎట్టకేలకు అంగీకరించారు. తాడేపల్లి వెళ్లాను కానీ.. ఎవరినీ కలవలేదని తొలి రోజు కస్టడీలో ఆయన బుకాయించారు. రెండోరోజు విచారణలో పోలీసులు.. 12వ తేదీ నాటి ఆయన కాల్‌డేటాను ముందు పెట్టి, ఆ రోజు ఉదయం నుంచి రాత్రి వరకు తాడేపల్లిలోనే మీ ఫోన్ లొకేషన్ చూపిస్తోందని గట్టిగా ప్రశ్నించారు. దీంతో ఆరోజు తాను జగన్‌ను కలిశానని వంశీ అంగీకరించారు. అయితే జగన్ వద్ద కిడ్నాప్ విషయాన్ని ప్రస్తావించలేదని చెప్పినట్లు తెలిసింది. రెండోరోజు బుధవారం వంశీతోపాటు సహనిందితులు శివరామకృష్ణ ప్రసాద్, లక్ష్మీపతిలను కూడా పోలీసులు కస్టడీలోకి తీసుకుని వేర్వేరుగా విచారించారు. వంశీని దాదాపు 25 ప్రశ్నలు అడగ్గా.. ఎక్కువ వాటికి తనకేం తెలియదనే బదులిచ్చినట్లు సమాచారం.

పూర్తి వివరాలు 2వ పేజీలో


SRISAILA DEVASTHANAM

## శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం



### మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు - 2025

ప్రకటన

ముఖ్య కార్యక్రమములు

| | | |
|---|---|---|
| 26.02.2025 మహాశివరాత్రి | సాయంత్రం: 5.30 గం.లకు | ప్రభోత్సవం |
| | రాత్రి : 7.00 గం.లకు | నందివాహన సేవ |
| | రాత్రి : 10.00 గం.ల నుండి | శ్రీ స్వామి వారి కి లింగోద్భవ కాల మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పాగాలంకరణ |
| | రాత్రి : 12.00 గం.లకు | శ్రీ స్వామి అమ్మవార్ల దివ్య కల్యాణమహోత్సవం |
| 27.02.2025 | సాయంకాలం: 5.00 గం.లకు | రథోత్సవం |
| | రాత్రి : 8.00 గం.లకు | తెప్పోత్సవం |
| 28.02.2025 | ఉదయం: గం.8.10 ని.లకు | పూర్ణాహుతి, కలశోద్వాసన, అపభృథం, వసంతోత్సవం, త్రిశూలస్నానం |
| | సాయంత్రం: గం.6.00 లకు | సదస్యం, నాగవల్లి, ఆస్థాన సేవ |
| | రాత్రి : గం. 7.30 లకు | ధ్వజావరోహణ |
| 01.03.2025 | రాత్రి : గం. 7.30 లకు | అశ్వవాహన సేవ |
| | రాత్రి : గం. 8.30 లకు | పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంత సేవ |

శ్రీ స్వామి అమ్మవార్ల సేవలో...

సం/- యం.శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి


## తూర్పుగోదావరి జిల్లాలో...
# తీవ్ర విషాదం..!!



## గోదావరిలో
## స్నానానికి వెళ్లి ఐదుగురు
## యువకులు మృతి

తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం తాడిపూడిలో విషాదం చోటుచేసుకుంది. గోదావరిలో స్నానానికి దిగి ఐదుగురు యువకులు మృతిచెందారు. మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున 11 మంది యువకులు గోదావరిలో స్నానం చేసేందుకు వెళ్లారు. నదిలో లోతుగా ఉన్న ప్రదేశాన్ని గుర్తించకపోవడంతో వారిలో ఐదుగురు యువకులు నీటిలో మునిగిపోయారు. ఈ క్రమంలో ఒకరినొకరు రక్షించుకునే ప్రయత్నంలో ఆ ఐదుగురూ గల్లంతై ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. మృతులు టి.పవన్ (17), పి. దుర్గాప్రసాద్ (19), పి.సాయి కృష్ణ (19), ఎ. పవన్ (19), జి.ఆకాశ్ (19)గా గుర్తించారు. వీరంతా కొవ్వూరు, తాళ్లపూడి, రాజమహేంద్రవరంలో ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు. యువకులంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో విషాదఛాయలు అలముకున్నాయి. కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, డీఎస్పీ దేవకుమార్ గాలింపు చర్యలను పర్యవేక్షించారు.

### గోదావరిలో ఐదుగురు యువకులు గల్లంతు

మహాశివరాత్రి సందర్భంగా గోదావరిలో

పుణ్యస్నానాల కోసం దిగారు యువకులు

ఈతరాకపోవడంతో ప్రవాహంలో కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది

తెలుగు రాష్ట్రాల్లో మహాశివరాత్రి సందర్భంగా సందడి నెలకొంది

భక్తుల శివనామ స్మరణతో కిటకిటలాడుతున్నాయి శివాలయాలు

మహా పండుగ వేళ తూర్పు గోదావరి జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది

ముగ్గురి మృతదేహాలను వెలికి తీశారు. మరో ఇద్దరి కోసం గాలింపు చేపట్టారు



తూర్పుగోదావరి జిల్లా తాడిపూడిలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. గోదావరి నదిలో ఐదుగురు యువకులు గల్లంతయ్యారు. మహాశివరాత్రి సందర్భంగా గోదావరిలో పుణ్యస్నానాల కోసం దిగారు యువకులు. ఈతరాకపోవడంతో ప్రవాహంలో కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది. ఆ ఐదుగురిని తిరుమలశెట్టి పవన్, పడాల దుర్గాప్రసాద్, అనిశెట్టి పవన్.. గర్రె ప్రకాష్, పడాల సాయిగా గుర్తించారు పోలీసులు.

..2వ పేజీలో



చనిపోయిన యువకులు

సూర్య



# ప్రధాని మోదీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ..

**ఈ అంశాలపైనే కీలక చర్చ..**
**సీఎం రేవంత్‌కు ప్రధాని మోదీ సూచనలు..**
**పెండింగ్ అంశాలపై.. దృష్టిపెట్టాలని సీఎం రేవంత్‌కి ప్రధాని మోదీ సూచన**
**ప్రధాని ఆవాస్ యోజన గ్రామీణపథకం..**
**తెలంగాణలో అమలు కావడం లేదు**
**2025 మార్చి 31 నాటికి సర్వే పూర్తి చేసి..**
**అర్హులను గుర్తించాలి**
**శంషాబాద్ ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి**
**రూ.150 కోట్లు చెల్లించాలి**
**మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో.. 3మొబైల్ కనెక్టివిటీప్రాజెక్టులు పెండింగ్‌లోఉన్నాయి**
**బీబీనగర్ ఎయిమ్స్‌కి విద్యుత్, వాటర్ సప్లై కోసం.. రూ.1365.95 కోట్లు చెల్లించాలి**
**తెలంగాణలో రెండు రైల్వే ప్రాజెక్ట్‌ల కోసం..**
**అటవీ అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయి**
**రాష్ట్ర ప్రభుత్వం అంచనాలను సవరించి**
**పంపాలని మోదీ సూచనలు..**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు.. బుధవారం ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన రేవంత్ రెడ్డి పలు విషయాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా SLBC టన్నెల్ సహాయక చర్యల గురించి ప్రధాని మోదీకి సీఎం వివరించారు.

**దీంతోపాటు తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టుల జాబితాను ప్రధాని మోదీకి రేవంత్ రెడ్డి అందజేశారు..**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తెలంగాణ ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు.. బుధవారం ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన రేవంత్ రెడ్డి పలు విషయాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా SLBC టన్నెల్ సహాయక చర్యల గురించి ప్రధాని మోదీకి సీఎం వివరించారు. దీంతోపాటు తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టుల జాబితాను ప్రధాని మోదీకి రేవంత్ రెడ్డి అందజేశారు.. ప్రధానంగా 5 అంశాలపై వినతులు సమర్పించారు సీఎం రేవంత్ మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవం, ట్రిపుల్ ఆర్‌తో పాటు ఫ్యూచర్ సిటీకి సాయం చేయాలని కోరారు. హైదరాబాద్ మెట్రో ఫేస్ – 2 కోసం రూ. 22 వేల కోట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.. రీజనల్ రింగ్ రోడ్డులో దక్షిణ భాగాన్ని కూడా మంజూరు చేయాలని కోరారు.. డ్రై పోర్ట్ నుంచి బందర్ పోర్ట్ వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే తో పాటు సమాంతరంగా గ్రీన్‌ఫీల్డ్ రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. మూసీ పునరజ్జీవన ప్రాజెక్టు కోసం నిధులు ఇవ్వాలన్నారు. గుజరాత్ సబర్మతి ప్రాజెక్టు మాదిరిగా మూసి ప్రాజెక్టు ఉంటుందని.. గోదావరి నదిని మూసితో అనుసంధానించి స్వచ్ఛమైన జలాలను అందించాలని కోరారు. 27 కొత్త మురుగునీటి శుద్ధి కేంద్రాలు మంజూరు చేయాలన్నారు. వరద నివారణకు రిటైనింగ్ వాల్స్ నిర్మాణం, కరకట్టల బలోపేతం చేయాలని.. దీనికోసం నిధులు కేటాయించాలని కోరారు.

**సీఎం రేవంత్‌కు ప్రధాని మోదీ సూచనలు..** ఈ సందర్భంగా సీఎం రేవంత్‌కు ప్రధాని మోదీ సూచనలు చేశారు. 2017 నుంచి 2022 వరకు పెండింగ్ అంశాలపై.. దృష్టిపెట్టాలని సీఎం రేవంత్‌కి ప్రధాని మోదీ సూచించారు. ప్రధాని ఆవాస్ యోజన గ్రామీణపథకం.. తెలంగాణలో అమలు కావడం లేదని.. 2025 మార్చి 31 నాటికి సర్వే పూర్తి చేసి.. అర్హులను గుర్తించాలని సీఎం రేవంత్‌కి సూచించారు. శంషాబాద్ ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి రూ.150 కోట్లు చెల్లించాలన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో.. 3మొబైల్ కనెక్టివిటీప్రాజెక్టులు పెండింగ్‌లోఉన్నాయని తెలిపారు. బీబీనగర్ ఎయిమ్స్‌కి విద్యుత్, వాటర్ సప్లై కోసం.. రూ.1365.95 కోట్లు చెల్లించాలని సూచించారు. తెలంగాణలో రెండు రైల్వే ప్రాజెక్ట్‌ల కోసం.. అటవీ అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మూడు నీటి పారుదల ప్రాజెక్ట్‌లు పెండింగ్‌లో ఉన్నాయని.. రాష్ట్ర ప్రభుత్వం అంచనాలను సవరించి పంపాలని మోదీ సూచించారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పెండింగ్ ప్రాజెక్ట్‌లపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## ఎట్టకేలకు అంగీకరించిన వంశీ

**పోలీసుల ప్రశ్నలు.. వంశీ జవాబులు**

**పోలీసులు: మీ సెల్‌ఫోన్లు ఎక్కడ ఉన్నాయి?**

**వంశీ:** నేను మూడు సిమ్‌లను రెండు ఫోన్లలో వేసి ఉపయోగిస్తున్నా. వాటిని ఎక్కడ పెట్టానో గుర్తు లేదు.

సత్యవర్ధన్‌ను అపహరించి హైదరాబాద్, విశాఖకు ఎందుకు తరలించారు? తరలించిన వారితో మీకేం సంబంధం?

ఎందుకు వచ్చారో, ఎక్కడకు తీసుకెళ్లారో నాకు తెలియదు. నాకు ఎటువంటి సంబంధం లేదు. వచ్చినవారిలో వేల్పుల వంశీ, వేణు, చేబ్రోలు శ్రీను ఎవరో నాకు తెలియదు. మిగిలినవారు నా అనుచరులే.

**పరారీలో ఉన్న నిందితులను మీరే దాచారా?**

**వాళ్లు ఎక్కడికి వెళ్లారో నాకు తెలీదు...వంశీ ఆదేశాల మేరకే చేశాం**



వంశీ ఆదేశాల మేరకే సత్యవర్ధన్‌ను అపహరించి బెదిరించావని.. హైదరాబాద్, విశాఖపట్నం తీసుకెళ్లామని నిందితులు శివరామకృష్ణ ప్రసాద్, లక్ష్మీపతి అంగీకరించినట్లు సమాచారం. కిడ్నాప్‌నకు వంశీయే ప్రణాళిక వేశారని తమకు యతీంద్ర రామకృష్ణ, యర్రంశెట్టి రామాంజనేయులు చెప్పారన్నారు. ఈ నెల 10న రామాంజనేయులు, వేణు, వేల్పుల వంశీ.. సత్యవర్ధన్‌ను కోర్టు నుంచి నలుపు రంగు కారులో హైదరాబాద్‌లోని వంశీ ఇంటికి తీసుకెళ్లినట్లు చెప్పారు. వంశీ ఆదేశాలతో తిరిగి విశాఖకు అదే కారులో తీసుకెళ్లి తొలుత హోటల్‌లో, తర్వాత ఓ ఫ్లాట్‌లో ఉంచామని వెల్లడించారు.

**జైళ్ల శాఖ డీఐజీ వరప్రసాద్ తనిఖీ...** గన్నవరం తెదేపా కార్యాలయంపై దాడి కేసులో నిందితుడైన ప్రభుకాంత్ వంశీ కోసం కృష్ణలంక స్టేషన్‌కు వచ్చాడు. ఆయన్ను ప్రభుత్వాసుపత్రికి, తిరిగి కారాగారానికి తీసుకెళ్తున్నప్పుడూ అనుసరించాడు. ప్రభుత్వాసుపత్రికి తరలించే సమయంలో మీడియాతో వంశీ మాట్లాడుతూ.. తనపై ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి వేధిస్తోందని ఆరోపించారు. మరోవైపు కోర్టు ఆదేశాలతో వంశీని జైల్లో వెస్టర్న్ కమోడ్, పడుకునేందుకు దిమ్మ ఉన్న సెల్‌కు మార్చారు. బుధవారం సాయంత్రం విజయవాడలోని జిల్లా కారాగారాన్ని జైళ్ల శాఖ డీఐజీ వరప్రసాద్ తనిఖీ చేశారు. వంశీ సెల్ వద్ద బందోబస్తు, వసతులను పరిశీలించారు.

## బూతుల పోసాని పాపం పండింది

**(మొదటిపేజీ తరువాయి)** పదజాలానికి ఫ్యాంటూ, షర్టూ వేస్తే అది పోసాని కృష్ణమురళి! పేరుకు ఆయనో సినిమా రచయిత, దర్శకుడు, నటుడు. ఆయన సినిమాల్లో నీతులు చెబుతుంటారు.. కానీ మైకు దొరికితే చాలు పచ్చిబూతులతో చెలరేగిపోతారు. ముఖ్యంగా వైకాపా అధికారంలో ఉన్న ఐదేళ్లలో జగన్ ప్రాపకం కోసం.. పదవుల కోసం అథఃపాతాళానికి దిగజారిపోయారు. అప్పట్లో ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు, లోకేశ్, జనసేన అధినేత పవన్ కల్యాణ్, వారి కుటుంబసభ్యులపై పచ్చి బూతులతో చెలరేగిపోయేవారు. వారిని ఎంతగా తిడితే జగన్ దగ్గర అన్ని మార్కులు పడతాయన్న ఉద్దేశంతో నోటికి అడ్డూ అదుపూ లేకుండా విరుచుకుపడేవారు! సైకో వెధవా, దరిద్రపు..., దొంగ....., లోఫర్..., బేవార్స్..., తాగుబోతు..., తిరుగుబోతు, ఆంబోతు... ఇవన్నీ పోసాని తిట్ల దండకంలో అతి సాధారణమైన బూతులు! రాయడానికి వీల్లేని, అత్యంత అభ్యంతకరమైన భాషతో అప్పటి ప్రతిపక్ష నాయకుల్ని తిట్టిపోశారు. పోసాని ప్రెస్‌మీట్ టీవీల్లో వస్తోందంటే చిన్న పిల్లలు, ఆడపిల్లలున్న ఇళ్లలో వెంటనే ఛానల్ మార్చేయడమో, టీవీ కట్టేయడమో చేసేవారంటే ఆయన ఎంత నీచంగా మాట్లాడేవారో అర్థమవుతుంది. ప్రెస్‌మీట్‌లకు కూడా సెన్సార్ ఉంటే పోసాని ప్రెస్‌మీట్లకు ఏ సర్టిఫికెట్ ఇచ్చేవారేమో! బూతుల ఎన్‌సైక్లోపీడియా వంటి బిరుదులు ఆయనకు అతికినట్టు సరిపోతాయి!

## ఎమ్మెల్సీ ఎన్నికలు నేడే

**2 పట్టభద్రులు, ఒక ఉపాధ్యాయ నియోజకవర్గాలకు**

**బరిలో మొత్తం 70 మంది అభ్యర్థులు**

**రాష్ట్రంలోని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ, ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాలకు గురువారం ఎన్నికలు జరగనున్నాయి.**



**అమరావతి:** రాష్ట్రంలోని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ, ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాలకు గురువారం ఎన్నికలు జరగనున్నాయి. 16 జిల్లాల పరిధిలోని 1,062 కేంద్రాల్లో ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ పోలింగ్ జరగనుంది. ఈ మూడు నియోజకవర్గాల పరిధిలో 70 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. 6,84,593 మంది ఓటర్లు ఉన్నారు. పోలింగ్ ముగిసే సమయానికి కేంద్రం లోపల క్యూలైన్లో ఉన్నవారందరికీ ఓటేసే అవకాశం కల్పిస్తారు. పోలింగ్ కోసం ఎన్నికల సంఘం పటిష్ఠ ఏర్పాట్లు చేసింది.

# తూర్పుగోదావరి జిల్లాలో తీవ్ర విషాదం..!!

**గోదావరిలో ఐదుగురు యువకులు గల్లంతు**

**మహాశివరాత్రి సందర్భంగా గోదావరిలో పుణ్యస్నానాల కోసం దిగారు యువకులు...ఈతరాకపోవడంతో ప్రవాహంలో కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది**

**తెలుగు రాష్ట్రాల్లో మహాశివరాత్రి సందర్భంగా సందడి నెలకొంది...హరహర మహాదేవ శంభో శంకర అని భక్తుల శివనామ స్మరణతో కిటకిటలాడుతున్నాయి శివాలయాలు**

**మహా పండుగ వేళ తూర్పు గోదావరి జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది...ముగ్గురి మృతదేహాలను వెలికి తీశారు. మరో ఇద్దరి కోసం గాలింపు చేపట్టారు**

తెలుగు రాష్ట్రాల్లో మహాశివరాత్రి సందర్భంగా సందడి నెలకొంది. హరహర మహాదేవ శంభో శంకర అని భక్తుల శివనామ స్మరణతో కిటకిటలాడుతున్నాయి శివాలయాలు. అయితే మహా పండుగ వేళ తూర్పు గోదావరి జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. తాళ్లపూడి మండలం తాడిపూడిలో గోదావరిలో పుణ్య స్నానానికి దిగిన ఐదుగురు యువకులు గల్లంతయ్యారు. వారిలో ముగ్గురి మృతదేహాలను వెలికి తీశారు. మరో ఇద్దరి కోసం గాలింపు చేపట్టారు. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని తెల్లవారుజామున 11 మంది యువకులు గోదావరిలో స్నానం చేసేందుకు వెళ్లారు. గోదావరి నది లోతుగా ఉన్న ప్రదేశాన్ని గమనించని ఐదుగురు యువకులు నీటిలో స్నానానికి మునిగిపోయారు. ఈ క్రమంలో ఒకరినొకరు రక్షించుకునే ప్రయత్నంలో ఆ ఐదుగురూ గల్లంతయ్యారు. తోటి యువకుల అరుపులు విన్న స్థానికులు



సంఘటనాస్థలానికి చేరుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయకచర్యలు చేపట్టారు. గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతైన వారిలో తిరుమల శెట్టి పవన్(17), పడాల సాయి కృష్ణ(19), పి. దుర్గాప్రసాద్ (19) మృతదేహాలు లభ్యమయ్యాయి. ఎ. పవన్ (19), జి.ఆకాశ్ (19) ఆచూకీ కోసం గాలింపు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. యువకులంతా కొవ్వూరు, తాళ్లపూడి, రాజమహేంద్రవరంలో ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులుగా గుర్తించారు. యువకులంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో ఆ ప్రాంతమంతా కుటుంబసభ్యులు రోదనలు మిన్నంటాయి. కాగా, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, డీఎస్పీ దేవకుమార్ దగ్గరుండి గాలింపు చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

## 40% ఓటర్ల ఆకాంక్షలు

# అక్కర్లేదా?

**ప్రజలివ్వని ప్రతిపక్ష హోదా కోసం జగన్ మంకుపట్టు**

**11 నియోజకవర్గాల్లో 25.48 లక్షల ఓటర్ల ప్రాతినిధ్యం ఏమైనట్టు?**

**వైకాపా శాసనసభాపక్ష నాయకుడిగా సభలో మాట్లాడేందుకు అవకాశం**

**మిగిలిన పది మంది ఎమ్మెల్యేలదీ మూగనోమే!**

**ప్రధాన ప్రతిపక్షనేత హోదా ఇస్తే తప్ప తాను శాసనసభకు రానంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్ పట్టిన మంకుపట్టు వల్ల.. ఆయనకు ఓటేసిన 40% మంది ఆకాంక్షలకు అర్థం లేకుండా పోతోంది.**

**అమరావతి:** ప్రధాన ప్రతిపక్షనేత హోదా ఇస్తే తప్ప తాను శాసనసభకు రానంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్ పట్టిన మంకుపట్టు వల్ల.. ఆయనకు ఓటేసిన 40% మంది ఆకాంక్షలకు అర్థం లేకుండా పోతోంది. వైకాపా గెలిచిన 11 నియోజకవర్గాల్లోని 25.48 లక్షల మంది ఓటర్లకు ప్రాతినిధ్యం లేకుండా పోతోంది. ఒక ఎమ్మెల్యేగా జగన్ బాధ్యతారాహిత్యం వల్ల.. రాష్ట్ర ప్రజల సమస్యలు సభ దృష్టికి రాకుండా పోయే ప్రమాదం ఉంటుంది. గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా 11 స్థానాలకే పరిమితమైంది. ఆ 11 నియోజకవర్గాల్లో 25.48 లక్షల మంది ఓటర్లున్నారు. రాష్ట్రవ్యాప్తంగా చూసినా.. తమకు 40% ఓట్లు వచ్చాయని గప్పాలు కొట్టుకుంటున్న జగన్.. సభలో వారి మాట వినిపించాల్సిన అవసరం లేదనుకుంటున్నారా? ప్రతిపక్షం అంటేనే.. రాష్ట్రంలో ఉన్న ప్రధాన సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చి, వాటిని ప్రభుత్వం పరిష్కరించేలా చేయాలి. ఇంత గురుతర బాధ్యతను జగన్ కాలరాస్తున్నారు.



**ముఖ్యమంత్రితో తాను సమానమనే భ్రమల్లోనే...** ప్రజలు ఇవ్వని 'హోదా'ను అదిరించో, బెదిరించో తెచ్చుకోవాలనే ధోరణిలోనే మాజీ సీఎం వ్యవహరిస్తున్నారు. కేవలం 11 స్థానాలతో శాసనసభలో తనకు ప్రతిపక్ష నేత హోదా రాదని తెలిసినా, 'ముఖ్యమంత్రితో సమానంగా నాకూ సభలో మైక్ ఇవ్వాలి, అందుకోసమే నాకు ప్రతిపక్ష నేత హోదా కల్పించాలి' అంటూ మాట్లాడుతున్న తీరు ఆయన నైజాన్ని బయటపెడుతోంది. శాసనసభాపక్ష నేతగా అవకాశం ఉన్నా వైకాపా శాసనసభాపక్ష నాయకుడిగా సభలో జగన్ మాట్లాడేందుకు అవకాశం ఉంది. దాన్ని వినియోగించుకునే ప్రయత్నం కూడా చేయట్లేదు. సభకు రాకుండానే తనకు మాట్లాడేందుకు మైక్ ఇవ్వరని, ప్రతిపక్ష నేత 'హోదా' ఇస్తేనే సభకు వస్తానంటూ మారం చేయడం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశమైంది. 'చిన్న పిల్లాడు చాక్లెట్ కోసం మారాం చేసినట్లుంది జగన్ తీరు' అని స్వయంగా ఆయన సోదరి, పీసీసీ అధ్యక్షురాలు షర్మిల చేసిన వ్యాఖ్యలు ప్రస్తావనార్హం.

**ఎమ్మెల్యేలదీ బాధ్యతారాహిత్యమే...** ఎమ్మెల్యేలను ఓటర్లు ఎన్నుకునేది ఎందుకు? శాసనసభకు వెళ్లి, తమ తరఫున మాట్లాడతారు, తమ సమస్యలపై స్వరాన్ని వినిపిస్తారనే కదా. 'ప్రజాపక్షం.. ప్రతిపక్షం' అంటూ మొన్న గవర్నర్ ప్రసంగం రోజున ప్లకార్డులు పట్టుకుని వచ్చిన వైకాపా ఎమ్మెల్యేలు.. అలా ప్రవర్తించారా? లేదా తమ నాయకుడికి 'హోదా' కోసమే సభలో నినాదాలు చేశారా అనేది ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఎమ్మెల్యేలుగా గెలిచినవారు శాసనసభకు కచ్చితంగా రావడం, తమ నియోజకవర్గాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తేవడం కనీస బాధ్యత. ఆ బాధ్యతను వైకాపా ఎమ్మెల్యేలు గాలికి వదిలేస్తున్నారు. కేవలం తమ నాయకుడికి 'హోదా' ఇస్తే చాలన్నట్లు వ్యవహరిస్తున్నారు.

**చేదుకో కోటయ్య.. ఆదుకో కోటయ్య.. కోటప్ప కొండకు వచ్చే**

## ఒక్కో ప్రభకు ఎంత ఖర్చవుతుంది..?

**కోటప్పకొండమీదున్న త్రికోటేశ్వరస్వామి ఆలయంలో ఈ తెల్లవారుజామున 2 గంటలకు బిందెతీర్థంతో మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మహాశివరాత్రి వేడుకలకు ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. కోటప్పకొండలో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లుచేసిన అధికారులు..3వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇక ఇక్కడికి వచ్చే ప్రభలు హైలెట్‌గా నిలుస్తున్నాయి..**



పల్నాడు జిల్లా నరసరావుపేటలోని కోటప్పకొండ శివరాత్రి శోభ సంతరించుకుంది. కోటప్పకొండ మహాశివరాత్రి తిరునాళ్లను రాష్ట్ర పండుగగా గుర్తించడంతో మరింత ప్రాధాన్యత పెరిగింది. ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు కోటప్పకొండకు తరలివస్తున్నారు. మరోవైపు కోటప్పకొండలో మహాశివరాత్రికి ప్రభల ప్రదర్శన అత్యంత వైభవంగా జరుగుతుంది. ప్రభల బండ్లకు కావలసిన ఎడ్లపై ప్రజలు అత్యంత శ్రద్ధ చూపుతారు. ప్రభలను రంగురంగుల కాగితాలతో అందంగా అలంకరించారు. కొన్ని ప్రభలకు విద్యుత్ దీపాలతో ఏర్పాటు చేస్తారు. ఈ ప్రభల ఊరేగింపులో మొక్కులు మొక్కుకుంటు ప్రభ ముందు నడుస్తూ కోటప్పకొండకు బయలుదేరారు. ప్రభ ముందు తప్పెట వాయిద్యాన్ని గమకాలతో సాగిస్తూ వుంటే వాయిద్యానికి తగినట్టుగా బండికి కట్టిన ఎద్దులు ఠీవిగా నడుస్తున్నాయి. గ్రామాలగుండా ప్రయాణించేటప్పుడు గ్రామస్తులు ఎదురు వచ్చి స్త్రీలు కడవలతో వార పోయగా, పురుషులు కత్తి చేత బట్టి, దండకాలు చదువుతున్నారు.

**ఒక్కో ప్రభకు ఎంత ఖర్చు అవుతుంది..?..** ప్రభ పల్నాడు సంస్కృతిలో భాగం.. కోటిన్నొక్క ప్రభ వస్తే కోటప్ప స్వామి కొండ దిగి వస్తాడని భక్తులు నమ్ముతారు. అందుకే ప్రతి గ్రామం నుండి పండుగ రోజు ప్రభ కట్టుకొని కొండకు వస్తారు. ప్రభ 60, 70 అడుగుల ఎత్తు ఉంటుంది. ఒక్కో ప్రభ నిర్మించడానికి ముప్పై నలభై లక్షల రూపాయల ఖర్చవుతుంది. తమ గ్రామం సుభిక్షంగా ఉండటానికి పాడిపంటలు సమృద్ధిగా ఉండి పశు పక్ష్యాదులతో గ్రామాలు తులతూగాలని కోరుకుంటూ ఈ ప్రభలు నిర్మిస్తారు. చిన్న పిల్లలు, ఆడవాళ్ళు, పెద్దలు అందరూ పండుగ రోజు ఈ ప్రభను కొండకు చేర్చడానికి నడుం కడతారు. హైదరాబాద్ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నా, విదేశాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నా కోటప్ప కొండకు రావడం ఆనవాయితీ. కోటప్పకొండ చుట్టు పక్కల గ్రామాలైన కావూరు, ఐసాయపాలెం, మద్దిరాల, యడవల్లి, అప్పాపురం, గోవిందాపురం, కోమటినేని వారి పాలెం, కమ్మవారి పాలెం ఇలా అనేక గ్రామాల నుండి ఈ ప్రభలు వస్తుంటాయి. మహా శివరాత్రి సందర్భంగా రాత్రి జాగారానికి ఈ ప్రభలే ప్రత్యేక ఆకర్షణ%ి% సంక్రాంతికి ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డ తమవాళ్లు వచ్చినా రాకపోయినా కోటప్ప కొండ తిరునాళ్ళకు మాత్రం తప్పకుండా వస్తారని మహిళలు చెబుతున్నారు. ప్రభలు అంగరంగవైభవంగా కొండకు బయలు దేరాయి. .. అంటూ భక్తులు ఉత్సాహంగా కొండకు తరలి వస్తున్నారు.

# భక్తుల సేవల్లో ట్రిపుల్ ఐటీ వాలంటీర్లు

**వేంపల్లె ఫిబ్రవరి 26 సూర్య న్యూస్:** మహాశివరాత్రి సందర్భంగా ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యా వాలంటీర్లు భక్తులకు వివిధ సేవలు అందజేశారు.






బుధవారం చక్రాయపేటలోని శ్రీవెంకటేశ్వర, వీరభద్ర స్వామి దేవస్థానంలో ట్రిపుల్ ఐటీ జాతీయ సేవా పథకం-15, 11 సంయుక్త ఆధ్వర్యంలో విద్యా వాలంటీర్లు విశేష సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ట్రాఫిక్, జన సమూహ నియంత్రణ కోసం కృషి చేశారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక చర్యలు తీసుకుని మార్గదర్శకత్వం అందించారు. ఆలయ పరిసరాల్లో శుభ్రత, బద్రత, క్రమశిక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అలాగే రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. వీరి సేవల పట్ల డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, ఏఓ రవికుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ దీప్తి అభినందించారు. ప్రోగ్రాం అధికారులు సుబ్బారాయుడు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న

# ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**ఉదయగిరి ఫిబ్రవరి 26 సూర్య న్యూస్** మండలంలోని దుత్తలూరు గ్రామ సమీపంలో కొండపై వెలసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామిని శివరాత్రి పర్వదినాన్ని



పురస్కరించుకొని, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ బుధవారం స్వామివారిని దర్శనం చేసుకున్నారు. ఆలయ చైర్మన్ కంభం విజయరామిరెడ్డి, ఆలయ అర్చక బృందం పూర్ణాహుతితో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి ఘన స్వాగతం పలికారు. అనంతరం రామలింగేశ్వర స్వామికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో శ్రీరామలింగేశ్వర స్వామి క్యాలండర్లను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన త్రాగునీటి మోటార్ మరియు పైపుల కొళాయిలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, శివరాత్రి పర్వదినాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని తెలిపారు. శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకోవడం సెంటిమెంట్ గా భావిస్తున్నట్లు ఆయన అన్నారు. ఉదయగిరి నియోజకవర్గాన్ని పర్యాటక కేంద్రంగా చేయడమే తమ లక్ష్యం అన్నారు. పర్యాటక కేంద్రంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం కూడా ఉంటుందని తెలిపారు. శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటరత్నం, మాజీ జెడ్పిటిసి సభ్యులు చీదర్ల మల్లికార్జున, వెంగళరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో దద్దరిల్లిన శివాలయాలు





**కొత్తపేట ఫిబ్రవరి 26 సూర్య న్యూస్ :** శివరాత్రి రోజున శివనామ స్మరణతో మండలాల్లో శివాలయాలు దద్దరిల్లాయి. తెల్లవారుజాము నుండే భక్తులు ఆలయాలలో క్యూ కట్టారు. అలాగేకొత్తపేట మండలం పలివెల గ్రామంలో శ్రీ ఉమా కొప్పు లింగేశ్వర స్వామి వారిని ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు, యువ నాయకులు బండారు సంజీవ్ దర్శించుకున్నారు. అనంతరం ఉమా కొప్పులింగేశ్వర స్వామి వారి రథోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివరాత్రి సందర్భంగా అన్నదానం

**పామిడి ఫిబ్రవరి 26 సూర్య న్యూస్** పట్టణంలో పెన్నా నది ఒడ్డున ఉన్నటువంటి శ్రీ బ్రహ్మం గారి దేవస్థానము నందు బుధవారం మహాశివరాత్రి సందర్భంగా భక్తాదులు




కమిటీ సభ్యులు జారి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు అనంతరం పూజారి లక్ష్మీదేవి భక్తాదులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి ఇక్కడ బ్రహ్మంగారిమఠంలో మహాశివరాత్రి సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఇస్తామన్నారు ఎందుకంటే అన్ని దానాల కల్లా అన్నదానం గొప్పది మానవ జీవితంలో ఎంతమందికి ఎన్ని డబ్బులు ఉన్న ఆశ అనేది అదుపు లేకుండా పోతుంది అదే అన్నదానం చేయడం వల్ల మహా పుణ్యం అంటే ఆకలితో ఉన్నవారికి అన్నం పెడితే కడుపునిండా భోంచేసిన తర్వాత అన్నదాత సుఖీభవ అరడమే గాక వారి ఆకలి తీర్చిన వారమవుతాము రాబోయే రోజుల్లో కూడా మహాశివరాత్రి పర్వదినమే అన్నదానం చేస్తామని తెలియజేశారు.

### శ్రీ కుమార రామా భీమేశ్వర స్వామి వారి దేవస్థానం నందు

## బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్

**కాకినాడ /సామర్లకోట బ్యూరో ఫిబ్రవరి 26 సూర్య న్యూస్** భక్తుల స్నానం ఆచరించే పుష్కరిణి, క్యూ లైన్లు, దేవాలయం పరిసరాలు, అంతరాలయము, ట్రాఫిక్, పార్కింగ్



ప్రదేశాలు పరిశీలించి ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాలని బందోబస్త్ అధికారులకు తగు సూచనలు జిల్లా ఎస్పీ ఇచ్చారు .ప్రత్యేకంగా అన్ని శాఖలతో కలిపి ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ను ఆ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన సీసీటీవీ ద్వారా బందోబస్త్ పర్యవేక్షణను పరిశీలించారు.2 డ్రోన్ల ద్వారా బందోబస్తును పర్యవేక్షిస్తున్నట్లు తెలియజేశారు. జిల్లా ఎస్.పీ తో కాకినాడ అదనపు ఎస్పీ ఎస్. శ్రీనివాస రావు, పెద్దాపురం ఎస్ డి పి ఓ శ్రీహరి రాజు, సామర్లకోట సీఐ కృష్ణ భగవాన్ తదితరులు ఉన్నారు.

# కమనీయం...ఆది దంపతుల పరిణయం...!

**కమనీయంగా కళ్యాణం... రమణీయంగా స్వామివారి ఊరేగింపు...శాస్త్రోక్తంగా వేదంపండితులమంత్రోచ్చారణలు**

**భక్తపారవస్యంతో పోటెత్తిన అశేష ప్రజానీకం...శివనామస్మరణతో మరుమోగిన శ్రీ శివాలయం**







**దేవనకొండ ఫిబ్రవరి 26సూర్య న్యూస్**

మహాశివరాత్రి సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ శివాలయం దేవాలయలో బుధవారం రోజు శివ నామ స్మరణతో మారుమోగింది. శివరాత్రిను ఉద్దేశించి శివాలయాలలో శివస్వాములు, భక్తులు ప్రాతః కాల అభిషేకం, లింగోద్భవ అభిషేకం, ప్రత్యేక పూజలను నిర్వహించి, స్వామివారికి నైవేద్యంని సమర్పించారు. శివస్వాములు స్వామివారికి ఆకుపూజ,మహా మంగళ హారతి, కుంకుమార్చన, బిల్వార్చన, తదితర పూజలను నిర్వహించారు. ఆలయన్నీ ముస్తాబు చేసి, విద్యుత్ దీపాలతో అలంకరించారు.రాత్రి సమయంలో ప్రత్యేక పూజలు జరిపి, జాగరణ నేపథ్యంలో భజనలు, పురాణాలు, భక్తి పాటలను పాడి రాత్రంతా మేల్కొన్నారు. తెల్లవారుజామున స్వామి అమ్మవార్లు కు శివస్వాములు ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాలతో పార్వతీ పరమేశ్వర కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం గ్రామపురవీధులగుండా స్వామివార్ల ఉత్సవవిగ్రహాలను ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివ దీక్ష స్వీకరించిన శివ స్వాములు శివ దీక్ష విరమించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, ప్రజలు శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

**మహానంది ఫిబ్రవరి 26 సూర్య న్యూస్ :** మహానందిలో గురు వారం అఖిల భారత ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం మండల అధ్యక్షులు ఉల్లి మధు తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఈ పోటీలను ప్రారంభిస్తారని అన్నారు. సీనియర్స్, సబ్ జూనియర్స్, న్యూ కేటగిరి విభాగాల్లో రాష్ట్రస్థాయి వృషభ బల ప్రదర్శన పోటీలు ఉంటాయన్నారు.

# రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం

**: ఆర్డీవో చల్లా విశ్వనాథ్**

**మహానంది,ఫిబ్రవరి 26సూర్య న్యూస్ :** రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం. నంద్యాల ఆర్డీవో చల్లా విశ్వనాథ్ అన్నారు. మహాశివరాత్రి శుభ సందర్భంగా బుదవారం నంద్యాల





జిల్లా కలెక్టర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు అయిన రాజకుమారి గనియా ఆదేశాల మేర కు నంద్యాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల వారి సొసైటీ సభ్యుల సహకారంతో, మహానంది మండలం ఇండియన్ క్రాస్ సొసైటీ మండల చైర్మన్ కే. అమర్నాథ్ వారి కమిటీ సభ్యులతో కలిసి మహానందిలో గరుడ నంది ఎదురుగా ఉచిత వైద్య శిబిరము, ఉచిత రక్తదాన శిబిరము మరియు ఉచిత క్యాన్సర్ పరీక్షలు ఉదయానంద హాస్పిటల్ వారు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమములు జరుగుచున్నవి. ఈ కార్యక్రమమును మండల రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు మరియు తహసిల్దార్ పి. రమాదేవి మేడం రిబ్బన్ కట్ చేసి దేవుని పూజతో ఈ కార్యక్రమములు ప్రారంభించిరి. ఈ కార్యక్రమమునకు మంద అల్ఫోన్సా జావలి అడిషనల్ డి.ఎస్.పి రక్తదాన శిబిరం ను ప్రారంభించారు. మహానంది మండలం ఏస్ ఐ రామ్మోహన్ రెడ్డి మరియు దస్తగిరి పర్ల,ఉస్మాన్ భాష, నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహానంది మండలం చైర్మన్ అమర్నాథ్, కమిటీ సభ్యులు కే. స్వాములు, సి. శ్రీనివాసులు, కమలాకర్‌నాయుడు, మద్దిలేటి,వెంకటేష్, రాంప్రసాద్, బాలు, నరసింహులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గ్రామోత్సవం

**గవిమల్లేశ్వరునికీ విశేష అలంకరణ, పూజలు**

**వేంపల్లె ఫిబ్రవరి 26 సూర్య న్యూస్** స్థానిక పాపాగ్నీ నది ఒడ్డున వెలసిన శ్రీదుర్గా గవిమల్లేశ్వరస్వామి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ఛైర్మన్



రాఘవేంద్ర ప్రసాద్ వెల్లడించారు. మహాశివరాత్రి సందర్భంగా బుధవారం గవిమల్లేశ్వరునికీ విశేష అలంకరణ, ప్రత్యేక పూజలు చేశారు. స్వామిని దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారుజామునే పోటెత్తారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ అర్చకుడు ప్రసాద్ శర్మ నేతృత్వంలో ఉదయం 3 గంటల నుంచి పంచామృత అభిషేకం, అర్చన, మహా మంగళహారతి తదితర పూజాది కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆలయాన్ని ప్రత్యేక పూలమాలలతో సుందరంగా అలంకరించినట్లు తెలిపారు. అనంతరం పట్టణ పురవీధుల్లో తాళమేలాలతో వైభవంగా గ్రామోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. అలాగే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశామన్నారు.

### మహా శివరాత్రి సందర్భంగా నూకల మురళి ఫ్రెండ్స్ గ్రూపు ఆధ్వర్యంలో

# భక్తులకు 8 రకాలు ప్రసాదాలు పంపిణీ

**25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ ఇయర్ పూర్తి చేసుకొన్న నూకల మురళి ఫ్రెండ్స్ గ్రూపు సేవలు**

**విజయవాడ ఫిబ్రవరి 26 సూర్య న్యూస్ :** మహాశివరాత్రి సంవత్సరాలుగా ప్రతి ఏడాది నూకల మురళి ఫ్రెండ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో ప్రసాదాలు పంపిణీ చేస్తున్నారు. భక్తుల సేవలో



వారు సిల్వర్ జూబ్లీ ఇయర్ - 25 వ సంవత్సరాలుగా భక్తులకు ప్రసాద పంపిణీ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం కెనాల్ రోడ్డు వినాయకుడి గుడి దగ్గర 10 వేల మంది భక్తులకు చక్కెరపొంగళి, పులిహోర, దద్దోజనం, కదంభం, స్వీట్లు,తదితరాల 8 రకాలు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 37 వ డివిజన్ కార్పొరేటర్ మండేపూడి చటర్జీ, కమిటీ సభ్యులు ప్రసాద పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. సుమారు పదివేల మందికి ప్రసాద పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంకి సహకరించిన దాతలు అందరికీ నిర్వాహకులు హృదయపూర్వక ధన్యవాదాలు. తెలిపారు. ఈ కార్యక్రమంలో నూకల మురళి ఫ్రెండ్స్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు మాజీ కార్పొరేటర్ నూకల నాగేశ్వరరావు,పెరుమాళ్ళ సుబ్రహ్మణ్యం, వక్కలగడ్డ అమర్, వందనపు శ్రీనివాసరావు, మాడుగుల వరప్రసాద్,బయన కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### జొన్నాడ శివాలయం వద్ద

# భారీ అన్నసమారాధన

**ఆత్రేయపురం /ఆలమూరు ఫిబ్రవరి 26సూర్య న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ గోదావరి నదీ తీరం లో ఉన్న అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం వద్ద






బుధవారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. రావులపాలెం కు చెందిన డొక్కా సీతమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ అన్న సమారాధనకు వేలాదిమంది భక్తులు తరలివచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. మూడేళ్ల క్రితం రావులపాలెంలో మిత్రులంతా కలిసి ఏర్పాటుచేసిన డొక్కా సీతమ్మ సేవాసమితి వాట్సాప్ గ్రూప్ ద్వారా సేకరిస్తున్న విరాళాలతో అనేకమందికి ఆర్థిక సాయం తో పాటు అన్న సుమారాధనలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సేవా సమితి సభ్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ సేవా సమితి గ్రూప్ ఫౌండరీ పిల్లా శ్రీదేవి, సంస్థ నిర్వాహకులు వల్లెం రాజేష్, మరియు సంస్థ సభ్యులు తో గరు ఉదయ్, కోరే తేజ సాయి, కానుబోను తేజమనికంట, పడాల పద్మ, పిల్లా శేషా రత్నం, చిలువూరి లక్ష్మి, గారు బృందావ నం లక్ష్మి, వల్లెం రజిని తదితరులు పాల్గొన్నారు.

# కోకర్ణేశ్వర స్వామి టెంపుల్ కి పోటెత్తిన భక్తులు









**రైల్వేకోడూరు ఫిబ్రవరి 26 సూర్య న్యూస్:** నియోజకవర్గం లోని ఓబులవారిపల్లి మండలం బికమ్మ పల్లె గ్రామంలో వెలసిన గోకర్ణేశ్వర పరమేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు గోకర్ణేశ్వర స్వామి దర్శనానికి సుమారు పదివేల మంది భక్తులు దర్శించుకుని పూజలు కార్యక్రమంలో పాల్గొన్నారు దేవాలయానికి విచ్చేసిన భక్తులకి మాజీ తానా ప్రెసిడెంట్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేమన సతీష్ అన్నదానం నిర్వహించారు ఈ ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త చప్పిడి రమేష్ బాబు ఉప ధర్మకర్త వేమన నారాయణ నాయుడు మాట్లాడుతూ ఈ సుమారు ఐదు వందల సంవత్సరాల చరిత్ర కలిగి శిథిలావస్థలో ఉన్నటువంటి గుడిని 2019 సంవత్సరంలో మాజీ తానా ప్రెసిడెంట్ ప్రస్తుత తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి సతీష్ ప్రత్యేక చొరవ తీసుకుని పునర్ స్థాపించడం జరిగిందన్నారు బికమ్మ పల్లి చుట్టుపక్కల పరిసరాల గ్రామాల నుండి ప్రతి ఒక్కరు దాతృత్వ హృదయముతో ఆలయ అభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు ప్రత్యేకంగా కళ్యాణ మండప నిర్మాణానికి మాజీ తానా ప్రెసిడెంట్ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేమన సతీష్ దాదాపు 60 లక్షల రూపాయల నిధులను కేటాయించి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తారన్నారు అంతే కాకుండా సుమారు 15 లక్షల రూపాయలు నిధులు హెచ్చించి ఆంజనేయస్వామి విగ్రహం నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు ఆలయ కొండను మట్టితో నుంచి వెడల్పు చేసి సిమెంటు రోడ్లు నిర్మాణం చేపడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సూర్య
గురువారం 27 ఫిబ్రవరి, 2025

# శివనామ స్మరణతో దద్దరిల్లిన శైవక్షేత్రాలు

**భక్తి భక్తిశ్రద్ధలతో భక్తులు ఘనంగా శివరాత్రి వేడుకలు**

**ఆత్రేయపురం ఫిబ్రవరి 26 సూర్య న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం నియోజకవర్గంలో గల శైవక్షేత్రాలు ఎక్కడ చూసినా శివనామస్మరణతో



మార్మోగాయి.తెల్లవారు జామున నుంచే పెద్ద ఎత్తున భక్తులు కాలువల్లో పుణ్య స్నానాలు ఆచరించారు.సమీపంలో గల శైవ క్షేత్రాలకు వెళ్లి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ముఖ్యంగా ప్రసిద్ధిగాంచిన స్వయంభూ క్షేత్రమైన ఆత్రేయపురం మండల పరిధిలోని వసంతవాడ పార్వతి పరమేశ్వర ర్యాలీ ఉమకమండలేశ్వర స్వామి, ఆత్రేయపురం రాజరాజేశ్వరి దేవాలయం నందు తెల్లవారుజామునుండే విశేష సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలి వచ్చి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.స్వామి వారికి అర్చకులు ప్రత్యేక అభిషేకాలు చేశారు.తెల్లవారు జామున నుండే స్వామి వారి దర్శనం కోసం శివాలయం నందు బారులు తీరారు.వేలాది సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. మరో ప్రక్క ఓం కార నాదంతో శివాలయాలు ఎక్కడికక్కడ మార్మోగాయి.భక్తులు ప్రదక్షిణలు చేస్తూ హర హర మహా దేవ శంభో శంకర అంటూ శివనామ స్మరణతో మర్మోగించారు.స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు.ఎక్కువ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో దేవస్థానం వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూలైన్లు ద్వారా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ.ఓ భాగవతుల వెంకటరమణమూర్తి, ఆధ్వర్యంలో భక్తులకు ఏవిధమైన అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు.స్థానిక ఎస్.ఐ ఎస్ రాము పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## గోదావరి స్నానాలకు వెళ్ళిన ఐదుగురు

# యువకులు గల్లంతు

**తాళ్ళపూడి ఫిబ్రవరి 26 సూర్య న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లాలోని బుధవారం నాడు విషాదం చోటు చేసుకుంది.ఈ సందర్భంగా మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా తాళ్లపూడి మండలంలోని తాడిపూడి గ్రామం వద్ద ఉన్న ఇసుక ర్యాంపు సమీపంలో




గోదావరి స్నానాలకు 11 మంది యువకులు వెళ్లారు అందులో ఐదుగురు యువకులు గల్లంతయ్యారు ఈ సందర్భంగా వారి వివరాలు తెలపగా అనిశెట్టి పవన్(18) , తిరుమలశెట్టి సాయి పవన్ (20 ) , గరే ఆకాష్ (18) ,పడాల దుర్గాప్రసాద్ (17), పడాల సాయి( 17 ) గా స్థానికులు గా తెలపక వారి కోసం అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు ఈ సందర్భంగా మృతదేహాలు వెలికితీయగా లభ్యమయ్యాయి ఘటన స్థలం వద్ద కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి ఈ విషయం కొవ్వూరు ఎమ్మెల్యే కు తెలియగాతాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో జరిగిన ఘోర దుర్ఘటన ఎంతో కలచివేసిందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు మహాశివరాత్రి పర్వదినం రోజున గోదావరిలో స్నానం చేస్తుండగా యువకులు మునిగి ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరం పేర్కొన్నారు ఘటన జరిగిన వెంటనే కుటుంబాలను పరామర్శించినట్లు చెప్పారు రాష్ట్ర ప్రభుత్వం తరఫున బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు మరియు తాళ్లపూడి మండలం తాడిపూడి గోదావరిలో బుధవారం ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందిన ఐదుగురు యువకులను పోస్టుమార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాగా ఈ విషయం తెలుసుకున్న మంత్రి కందులు దుర్గేష్ ఆసుపత్రి వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు , కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొనారు తాడిపూడి ప్రమాద ఘటనపై కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ స్థానికంగా స్నానం చేయడానికి రెండు వ్యాంపులు ఏర్పాటు చేశామని ఈ ర్యాంపు స్నానానికి లేదని స్థానికులు అవ్వడం వలన యువకులు గోదావరి గట్టుకు దగ్గరకు ఉందని ఈ రేవుకి చేరుకుని మృత్యువాత పడ్డాదని తెలియజేశారు ఈ సందర్భంగా ప్రభుత్వంతో సంప్రదించి మరణించిన వాళ్ళ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని కలెక్టర్ అన్నారు.

## శ్రీ కామాక్షి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో

# భక్తులకు ఇబ్బంది లేకుండా చేస్తున్న ఆవుల వాసు

**విడవలూరు ఫిబ్రవరి 26 సూర్య న్యూస్** మండల పరిధిలో ని రామచట్టం గ్రామంలో శ్రీ కామాక్షి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో. మహాశివరాత్రి సందర్భంగా.





దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ కాశీ విశ్వనాధుని స్మరిస్తూ అనేకమంది భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామి వారిని పూజించారు. ఈ సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు రామతీర్థం పంచాయతీ టీడీపీ నాయకుడు ఆవులు వాసు ఆధ్వర్యం లో. దేవాలయానికి విచ్చేసిన టువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా వచ్చిన భక్తులకు. ప్రసాదాలు వాటర్ బాటిల్స్. పంపిణీ చేశారు. అదేవిధంగా వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఏ కార్యక్రమంలో ఆవులు వాసు మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేస్తున్నాము. మా బృందం ఎప్పుడు అన్ని వేళలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలకు చుస్తునారు. ఈ కార్యక్రమంలో ఆవుల వాసు, అద్దిరాల సురేష్, శ్రీహరికోటి గోపి,హరి, భక్తులు పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న డీజిల్ దొంగలు

**దేవనకొండ ఫిబ్రవరి 26 సూర్య న్యూస్:** మండల పరిధిలోని ఈదుల దేవరబండ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో అర్ధరాత్రి లారీ ఆపి విశ్రాంతి తీసుకుంటున్న డ్రైవర్ను గమనించిన దొంగలు నాలుగు లారీలలో డీజిల్ ట్యాంక్ ను చాకచక్యంగా తెరిచి అందులో ఉన్న సుమారు 800 లీటర్ల డీజిల్ను దొంగలించారు. ఈ విషయాన్ని ఉదయం గమనించిన లారీ డ్రైవర్ లబోదిబోమంటూ సాయంత్రం వరకు అదే స్థానంలో వేచి ఉన్నారు. జరిగిన ఈ సంఘటనపై డ్రైవర్ మాట్లాడుతూ ఆగి ఉన్న నాలుగు లారీలలో గుర్తుతెలియని దుండగులు డీజిల్ దొంగతనం చేశారని దగ్గర్లోని పెట్రోల్బంక్ వద్ద ఆయిల్ చోరీ ముఠా కదలికలు సీసీ కెమెరాలలో రికార్డు అయ్యాయి. పోలీసులు ఆయిల్ చోరీలపై దృష్టి సారించి నిందితులను పట్టుకుని చోరీలను అరికట్టాలని డ్రైవర్లు వేడుకున్నారు. తరచూ జరుగుతున్న దొంగతనాలలో కొన్ని సార్లు వారి ఫోన్లను సైతం దుండగులు ఎత్తుకుపోతున్నారని బాధితులు వాపోయారు. దీనిపై పోలీస్ శాఖ నిందుతునని కఠినంగా శిక్షించాలని వారు కోరారు.





## రామచంద్ర మాలిక్ బాబా గుడి నందు

# బండలాగుడు పోటీలు

**మొదటి బహుమతిగా 50వేల రూపాయలు**

**డోన్ ఫిబ్రవరి 26 సూర్య న్యూస్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని డోన్ పట్టణంలోని రామచంద్ర మాలిక్ బాబా గుడి నందు సీనియర్ రాష్ట్రస్థాయి ఎద్దుల





బండలాగుడు పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఈ పోటీలలో పాల్గొనే వారు ఫిబ్రవరి 28వ తేదీ లోపల ఎంట్రీ ఫీజు 800 రూపాయలను కట్టి వారి పేర్లు నమోదు చేసుకున్నట్లయితే వారికి శుక్రవారం ఉదయం 8 గంటలకు పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఈ పోటీలలో గెలుపొందిన మొదటి ఐదుగురు విజేతలకు 50, 000వేలు,40,000వేలు, 30000వేలు,20,000వేలు,10000 వేలు రూపాయల బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందని ఆలయ కమిటీ పెద్దలు నాగిరెడ్డి,ఉల్లిగడ్డల ప్రసాద్, డి.ఫరీద్, శేఖర్ రెడ్డి లు తెలిపారు.ఈ బహుమతులకు విరాళం అందజేసిన దాతలు డబ్బే లక్ష్మన్న, పోస్ట్ ప్రసాద్,కున్నూరు కుమార్, కోట్రికే హరి కిషన్,మురారి వెంకటేశ్వర్లు, కడిమెట్ల సురేష్ ప్రజా వైద్యశాల మల్లికార్జున,భువన టెక్స్ టైల్స్ ఆది,ఇతర దాతలను అభినందించారు.

## దక్షిణ కాశీలో మచిలీపట్నం ఫ్రెండ్స్ సర్కిల్

# మహా అన్నదాన కార్యక్రమం

**కృష్ణా /బ్యూరో మచిలీపట్నం ఫిబ్రవరి 26సూర్య న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని దక్షిణ కాశీగా పేరుపొందిన పెదకళ్ళేపల్లిలో బుధవారం మచిలీపట్నం




ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో 7,000 మందికి మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ 15 డివిజన్ మాజీ కౌన్సిలర్ లంకి శెట్టి వనజ ప్రారంభించారు.. పెదకళ్ళేపల్లి లో స్వయంభుగా కొలువుతీరిన శ్రీ దుర్గా పార్వతీ సమేత శ్రీ నాగేశ్వర స్వామి దేవస్థానం ఉదయం నుండి భక్తులతో కిటకిటలాడింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాద్ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చక్కటి ఏర్పాటు చేశారు. అవనిగడ్డ డిఎస్పి విద్యశ్రీ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తులు చక్కటి పార్కింగ్ ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశారు. భక్తులు తెల్లవారుజాము నుండి పితృదేవతలకు పిండ ప్రధానలు చేసి శివుడు దీవెనలు పొందారు. పెదకళ్ళేపల్లి ఓం నమశ్శివాయ నినాదాలతో హెూరెత్తింది. మచిలీపట్నం చెందిన సుధీర్ స్టూడియో అధినేత గిరిజాల సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో మిత్ర బృందం సుమారు రెండు లక్షల రూపాయలు తో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గత 14 సంవత్సరాల నుండి నిత్యం ఈ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని లంకిశెట్టి బాలాజీ అన్నారు. పెదకళ్ళేపల్లిలో పోలీస్ రెవెన్యూ,వైద్య ఆరోగ్యశాఖ, గ్రామపంచాయతీ, విద్యుత్ శాఖ అధికారులు, విజయ డైరీ వాలంటీర్లు చక్కటి ఏర్పాటు చేశారు... ఈ కార్యక్రమంలో సనక కుటుంబ సభ్యులు తాడేపల్లి రమేష్ తాడేపల్లి మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ముక్త్యాల క్షేత్రంలో వాగ్దేవి కళాశాల విద్యార్థుల సేవ

**జగ్గయ్యపేట ఫిబ్రవరి27 సూర్య న్యూస్** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వాగ్దేవి మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ముత్యాల భవాని సమేత ముక్తేశ్వర స్వామి



ఆలయంలో స్పెషల్ క్యాంప్ నిర్వహించారు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు దాదాపు 80 మంది వాగ్దేవి కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ దేవాలయంలో క్యూలైన్లో నిర్వహణ ట్రాఫిక్ నియంత్రణ వృద్ధులను దేవాలయంలోకి తీసుకెళ్లటం మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ అన్నదాన కార్యక్రమంలో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించి వేలాది భక్తులకు సౌకర్యవంతమైన దర్శనాన్ని కల్పించడంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ కరస్పాండెంట్ సరిత,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ బద్రి, ప్రవీణ మరియు వాలంటీర్స్ పాల్గొన్నారు భక్తులకు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రత్యేక జాతీయ సేవా సదస్సును నిర్వహించడం పట్ల స్థానిక ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ ( తాతయ్య) కళాశాల యాజమాన్యాన్ని వాలంటీర్లను అభినందించారు.


## మహాశివరాత్రి సందర్భంగా ప్రధమనంది దేవస్థానంలో

# పూజా కార్యక్రమాలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**

**నంద్యాల ఫిబ్రవరి 26 సూర్యా న్యూస్** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రధమనంది దేవస్థానం నందు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు . అనంతరం







ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ శివుడి అనుగ్రహంతో ప్రజలందరి జీవితాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాల ని ఆకాంక్షిస్తూ, మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సుపరిపాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు సంతృప్తికరంగా అందాలని, ప్రతీ ఇల్లు శోభాయమానంగా వెలుగొందాలని పార్వతీ పరమేశ్వరులని వేడుకున్నారు. శివుని దర్శనార్థం వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని ఆలయ కమిటీ వారికి తెలిపారు అనంతరం ఫిరోజ్ రిని వేద పండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందజేశారుఈ కార్యక్రమంలో ప్రధమనంది దేవస్థానం కార్యనిర్వహణాధికారి గోపి , ప్రధాన అర్చకులు ప్రవీణ్ ,రాఘవేంద్ర శర్మ , కామిని మల్లికార్జున , గోవింద నాయుడు , బుగ్గ రాముడు మారుతీ ప్రసాద్ , ఉప్పరి సురేష్ కుమార్ , బద్రిశెట్టి రవి , శివశంకర్ , భాస్కర్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు , భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనిశివునిఆరాధనలోభాగస్వాములయ్యారు.

# కన్నులపండువగా మహాశివరాత్రి పర్వదిన వేడుకలు

**ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు నివాసంలో ప్రత్యేక పూజలు**

**హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఎమ్మెల్యేలు, తెదేపా నేతలు, కూటమి కుటుంబ సభ్యులు**

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 26 సూర్య న్యూస్** నందిగామ మండలం మహాశివరాత్రి పర్వదినాన్ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఘనంగా నిర్వహించారు. ఆయన స్వగ్రామమైన ఐతవరం గ్రామంలోని స్వగృహంలో బుధవారం ప్రత్యేకంగా పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో శాసనసభ్యులు కృష్ణప్రసాదు , ఆయన సతీమణి శిరీష , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ముందుగా విఘ్నేశ్వర పూజ నిర్వహించారు. వేద పండితుల మంత్రో చ్చారణల నడుమ సంప్రదాయం ప్రకారం పూజ కార్యక్రమం కొనసాగించారు. పరమేశ్వరుని ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ఆకాంక్షించారు. లోకమంతా మార్మోగుతున్న శివనామస్మరణతో ఆ భోళా శంకరుడు మీరు కోరుకున్న ప్రతి వరాన్ని ప్రసాదించాలని, మీ ఇంటిల్లిపాదికీ ఆనందాన్ని, ఆరోగ్యాన్ని, విజయాన్ని అందివ్వాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ



సందర్భంగా ఐతవరంలోని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు నివాసం కోలాహలంగా మారింది.ఈ కార్యక్రమంలో మాజీ హెూంమంత్రి వర్యులు వసంత నాగేశ్వరరావు , వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి కృష్ణబాబు , ఏపీ మాదిగ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి , విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని) , ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య , ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు నెట్టెం రఘురాం , ఎమ్మెల్యేలు యార్లగడ్డ , కొలికేపూడి శ్రీనివాసరావు ,శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, బొండా ఉమామహేశ్వర రావు, మాజీమంత్రి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా, ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్తు మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి శ్రీ అక్కల రామ్మోహనరావు (గాంధీ), మైలవరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల), టీడీపీ నాయకులు, ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు, మీడియా సోదరులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఐ.ఎఫ్.టి.యు విలీన సభను
# విజయవంతం చేయండి

**గుంతకల్లు ఫిబ్రవరి 26 సూర్య న్యూస్ :** ఐ.ఎఫ్.టి.యు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో రాజమండ్రి నగరంలో మార్చ్ 2వ తారీకున గతములో



ఐఎఫ్టియు నుండి విడిపోయి ఐ.ఎఫ్.టి.యు కమిటీని ఏర్పాటు చేసుకున్న వారు మరల తిరిగి ఇప్పుడు ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీలోకి విలీనం కావడం జరుగుతున్నది. విలీన సభను విజయవంతం చేయడానికి వాల్ పోస్టర్లను విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐ.ఎఫ్.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాల కాలంలో ప్రజలకు రాజ్యాంగం ద్వారా వచ్చిన హక్కులను భావ ప్రకటన స్వేచ్ఛను తీవ్రంగా అణిచివేస్తూ రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీరం చేస్తూ తన ఫాసిస్ట్ పరిపాలనను కొనసాగించడం జరుగుతున్నది. బ్రిటిష్ ప్రభుత్వ కాలంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం నిర్వీరం చేస్తూ కార్పొరేట్ కంపెనీలకు, పెట్టుబడిదారి వర్గాలకు, బహుళ జాతి కంపెనీలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం జరుగుతున్నది. ప్రభుత్వ రంగ సంస్థల్లోని పెట్టుబడులను ఉపసంహరించుకుంటూ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను 100% అనుమతినివ్వడంతో ప్రభుత్వ ఉద్యోగులు కార్మికులు లక్షలాదిమంది అభద్రత భావంతో జీవించడం జరుగుతున్నది.ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయి, కేంద్ర ప్రభుత్వం 176 లక్షల కోట్లు అప్పు ఉన్నది దీనితో దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నది. దీని నుండి బయటపడడానికి మోడీ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలతో ఉత్తరప్రదేశ్ లో మహా కుంభమేళ కార్యక్రమాన్ని నిర్వహించి కోట్లాదిమంది ప్రజల హృదయాలలో హిందూ మతోన్మాదాన్ని నింపుతూ దేశంలో లౌకికవాద స్ఫూర్తిని దెబ్బతీయడం జరుగుతున్నది. ఇటువంటి సందర్భంలో రెండు విప్లవ కార్మిక సంఘాలు ఒకటి కావడం రాష్ట్రంలో కార్మిక ఉద్యమాలను మరింత విస్తృతపరచడానికి బలపడడానికి ఉపయోగపడుతుందని తెలుపుతూ రాజమండ్రిలో జరిగే విలీన సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు పట్టణ అధ్యక్షులు హనుమంతు, కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు సత్తార్, రఘునాథ రెడ్డి , కమిటీ సభ్యులు నారాయణ ,భాష ,రాందాస్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఉమా అనంత భోగేశ్వర స్వామి రధోత్సవం

**కొవ్వూరు ఫిబ్రవరి 26 సూర్య న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కారించుకుని తూర్పు గోదావరి జిల్లాలోని కొవ్వూరు మండలంలోని వాడపల్లి గ్రామంలో రధోత్సవం



ఘనంగా జరిగింది ఈ సందర్భంగా శ్రీ ఉమా అనంత భోగేశ్వర స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని రథంపై పెట్టి గ్రామ పురవీధులల్లో ఉపయోగించారు. ఈ సందర్భంగా వాడపల్లి గ్రామంలో ఉన్న ఉమా అనంత భోగేశ్వర స్వామి దేవాలయం వాడపల్లి చుట్టుపక్కల ఉన్న 10 గ్రామాలకు ఈ ఆలయం ప్రధాన ఉంటుందని ఈ రథోత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారిని ఊరేగించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు గ్రామ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో లుకలుకలు..!

**కష్టపడిన కార్యకర్త గుర్తించే నాధుడే లేడు?**

**గ్రామస్థాయిలో పార్టీ ఊసే లేదు.. కమిటీ నాయకులు ఎవరికి వారే యమునా తీరే..?**

**పామిడి ఫిబ్రవరి 26 సూర్య న్యూస్** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జనసేన పార్టీ వ్యవస్థాపకుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామస్థాయిలో అభివృద్ధి చెడాలనే




ఉద్దేశంతోనే పార్టీ కొన్ని సంవత్సరాలనుంచి నడుపుతున్నందున నరేంద్ర మోడీ గుర్తించి రాబోయే రోజుల్లో జనసేన పార్టీకి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఉద్దేశం తోనే ప్రతి ఒక్క సమావేశం లోనూ పవన్ కళ్యాణ్ ను నరేంద్ర మోడీ పేరు పెట్టి పిలుస్తున్నాడు కానీ గుంతకల్ నియోజకవర్గం పామిడి మండలంలో మాత్రం కష్టపడిన కార్యకర్తకు ఏమాత్రం న్యాయం జరగకుండా కేవలం వారి సొంత ప్రయత్నాలు చూసుకుంటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాటలు బేకాతన చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని జనసైనికులు ఆరోపిస్తున్నారు పామిడి మండలం జనసేన పార్టీ కోసం చాలామంది మేధావులు విద్యార్థులు ఉపాధ్యాయులు రైతులు మధ్యతరగతి కుటుంబాలందరూ కలిసికట్టుగా పనిచేయడం తో కూటమి ప్రభుత్వానికి ఓటు వేసి గుమ్మనూరు జయరామ్ గెలిపించారు కష్టపడని కార్యకర్తలు ఏమాత్రం గుర్తించకుండా ఉన్న కమిటీ సభ్యులు గతంలో మాదిరిగా ఇప్పుడు కూడా లుకులకు పెట్టుకుని నీకోసం పనిచేయకుండా కష్టపడిన వారిని ఏమాత్రం గుర్తించకుండా కేవలం కమిటీ సభ్యులు వారి స్వలాభం కోసమే పని కూటము ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ లోన్లు గోకులం షెడ్లు గాని ఏమాత్రం ప్రాధాన్యత చోటు చేసుకోకుండా ఉండటమే దీనికి నిదర్శనం చాలామంది మండలాల్లో కాస్త కూసో పని చేసుకుని పోతుంటే మండలంలో పామిడి మండలం లొ మాత్రం కమిటీ సభ్యుడు ఒకవైపు జనసేన పార్టీ కార్యకర్తలు ఒకవైపు ఉండి ఆశ్చర్యం గురిచేస్తుంది ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాత్రం గ్రామస్థాయిలో ప్రతి ఒక్క కార్యకర్త గుర్తించాలని చాలా సమావేశాలు చెబుతారు కానీ దీనికి విరుద్ధంగా మండల కమిటీ నాయకులు మాత్రం ఏమాత్రం కార్యకర్తను గుర్తించుకోకుండా ఉండటమే ఎందుకంటే కమిటీ సభ్యులు కూడా వొంటెద్దు పోకడికి పోయి ఏవైనా సమావేశాలు చేసేటప్పుడు మాత్రం హాజరవుతారు ఒకరు ఇద్దరు జనసేన పార్టీ కార్యకర్తలు లేరా అని ప్రశ్నిస్తే వందలాదిమంది ఉన్నాము కానీ మా కమిటీ సభ్యులు మాత్రం మాకు సమాచారం ఇవ్వరు ఎందుకంటే ఎవరికి వారే యమునా తీరులా పార్టీ అభివృద్ధికి నోచుకోకుండా ఉన్నారు మార్చి నెలలో ఆవిర్భావం దినోత్సవం కోసం ఇంతవరకు ఏ కార్యకర్త కూడా మండల నాయకుల దగ్గరికి వెళ్లి ఎలా సమావేశం ఎలా వెళ్దామని విషయాన్ని పూర్తిగా పక్కన పెట్టేసి కేవలం ఓ నాయకుడు తన స్వార్థం కోసం పని చేసుకుంటూ వెళుతున్నారు రాబోయే రోజుల్లో అయినా మండల కమిటీ ఎన్నుకునేటప్పుడు అందరికీ ఉపయోగపడే వారిని ఎన్నుకొని పార్టీ అభివృద్ధి చేసే నాయకులను ఎన్నుకుంటే అందరికీ న్యాయం జరుగుతుంది ఎందుకంటే ఇప్పుడున్న కమిటీ సభ్యులు ఇద్దరు ముగ్గురు తప్ప పార్టీ కోసం పనిచేయకుండా కేవలం వారి స్వంత ప్రయోజనాలు కొషం పార్టీ నిబంధనలు పక్కనపెట్టి అంత ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారు ఎందుకంటే ఎన్ని రోజులైనా మేమే మండల కమిటీలో ఉంటాం. మాకు ఎదురులేదు చెప్పడం గమనార్హం ఇప్పటికైనా నియోజకవర్గ నాయకులు జిల్లా నాయకులు నూతన కమిటీ ఏర్పాటు చేస్తే అందరికీ న్యాయం జరుగుతుందని కార్యకర్తలు కోరుతున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు సర్వం సిద్ధం

**31 లొకేషన్ లో 77 పోలింగ్ కేంద్రాలు....పోలింగ్ విధుల్లో 477 మంది అధికారులు**

**మూడు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ద్వారా పోలింగ్ సామాగ్రి పంపిణీ...ఓటు హక్కు వినియోగించుకోనున్న 63,114 మంది పట్టభద్రులు**

**పోలింగ్ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 4:00 వరకు..జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ -డీకే బాలాజీ**

**కృష్ణా /బ్యూరో మచిలీపట్నం ఫిబ్రవరి 26సూర్య న్యూస్ :** శాసనమండలి పట్టభద్రుల నియోజక వర్గానికి జిల్లాలో



నిర్వహించే పోలింగ్ కు ఏర్పాట్లు పూరి చేసి సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు.కృష్ణ- గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి జిల్లా పరిధిలో 63,114 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారన్నారు. వీరిలో గుడివాడ డివిజన్లో 18,440 మంది, మచిలీపట్నం డివిజన్లో 23,555, ఉయ్యూరు రెవెన్యూ డివిజన్లో 21,119 మంది ఓటర్లుగా ఉన్నారన్నారు. 77 పోలింగ్ కేంద్రాల్లో 42 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గా గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఓటర్ల స్లిప్పులను పంపిణీ చేశామని, కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించామన్నారు. 94 మంది ప్రిసైడింగ్ అధికారులు, 92 మంది ఏపీవోలు, 199 మంది ఓపీవోలు ఉన్నారని, వీరితో పాటు 92 మంది మైక్రో అబ్జర్వర్లు కూడా ఉంటారని తెలిపారు.జిల్లా



పరిధిలో మొత్తం 63,114 మంది ఓటర్లు ఉన్నారని వారిలో 35,321 మంది పురుషులు, 27,789 మంది మహిళలు,4 గురు థర్డ్ జెండర్స్ ఉన్నారన్నారు. 77పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, వీడియో గ్రాఫర్లను ఏర్పాటు చేశామని చెప్పారు. లిఅన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు 27వ తేదీ సెలవు.పోలింగ్ నిర్వహణ దృష్ట్యా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు 27వ తేదీ గురువారం సెలవు దినంగా ప్రకటించడం జరిగిందన్నారు. ఓటర్లుగా నమోదైన పట్టభద్రులు ఓటు వేసేటప్పుడు అభ్యర్థులకు ప్రాధాన్యత క్రమంలో 1,2,3 సూచిస్తూ బ్యాలెట్ పేపర్లో నమోదు చేయాలన్నారు.ఓటరు పోలింగ్ స్టేషన్ కు వచ్చేటప్పుడు సాధారణ ఓటరు కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని లేని యెడల ఆధార్ కార్డ్ ,డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్, పాస్ పోర్టు,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక



సంస్థలు లేదా ఇతర ప్రైవేట్ పారిశ్రామిక సంస్థలు ద్వారా ఉద్యోగులకు జారీ చేయబడిన సేవా గుర్తింపు కార్డు,ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు జారీ చేయబడిన అధికారిక గుర్తింపు కార్డులు.సంబంధిత ఉపాధ్యాయ గ్రాడ్యుయేట్ ల నియోజక వర్గానికి చెందిన ఓటర్లు ఉద్యోగంలో ఉన్న విద్యాసంస్థల చేజారీ చేయబడిన సేవా గుర్తింపు కార్డు,యూనివర్సిటీ జారీ చేసిన డిగ్రీ డిప్లొమా ఒరిజినల్ సర్టిఫికెట్,కాంపిటెంట్ అథారిటీ జారీ చేసిన ఫిజికల్ హ్యాండీక్యాప్ ఒరిజినల్ సర్టిఫికెట్,భారత ప్రభుత్వం సామాజిక న్యాయం సాధికారిక మంత్రిత్వ శాఖ వారిచే జారీ చేయబడిన ప్రత్యేక వైకల్యం ఐడి కార్డ్, వంటి పది రకాల గుర్తింపు పత్రాలను తీసుకురావచ్చునని కలెక్టర్ డీకే బాలాజీ వివరించారు.

## జగదాంబవీర బ్రహ్మానంద స్వామి
# కళ్యాణ మహోత్సవము

**దేవరపల్లి ఫిబ్రవరి 26 సూర్య న్యూస్** శివరాత్రి మహోత్సవంలో భాగంగా కామాక్షి విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో దేవరపల్లిలో కొలువైన గోవిందాంబ్ సమేత వీర బ్రహ్మేంద్ర



స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీ కామాక్షి విశ్వ సంఘం ఆధ్వర్యంలో భద్రం శివుడి వేషధారణలో ప్రజలను రంజింప చేచాడు ఇందులో ముఖ్యంగా భాగంగా శులాల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక ప్రశాంతంగా ఆలయం నెలకొంది ఈ కామాక్షి విశ్వబ్రాహ్మణ సంఘం దేవరపల్లిలో పూర్వకలాంనుండి నుంచి పేరు గాచింది త్రిశూర కార్యక్రమం కోసం ప్రజలు ఎ ప్పుడా ఎ ప్పుడా అని కళ్ళు కాయలు కాసేలాగా ఎదురుచూసేవారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పన్నా పల్లి సత్యనారాయణ, అధ్యక్షులు ఉప్పానాపల్లి బ్రహ్మాజీ ఈ దరాడ వీరబ్రహ్మం మొగులు తూర్తి గంగాధరం కీళ్ళ వీరబ్రహ్మం వెంటపాటి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ముక్త్యాలకు పోటెత్తిన భక్తకోటి

**జగ్గయ్యపేట ఫిబ్రవరి27 సూర్య న్యూస్** నియోజక వర్గంలోని ప్రముఖ శైవక్షేత్రాలు మహా శివరాత్రి సందర్భంగా భక్తులు పోటెత్తారు.ముక్త్యాలకు ముందురాత్రే చేరుకున్న భక్తులు




కృష్ణా నదిలో పుణ్యస్నానాలు చేసి తెల్లవారు ఝామునుండే భవాని ముక్తేశ్వరస్వామి వారి దర్శనానికి బారులు తీరారు.మధ్యాహ్నం వరకల్లా ఆంధ్రా,తెలంగాణ జిల్లాల నుండి వచ్చే భక్తులతో జన సముద్రంగా మారింది.జగ్గయ్యపేట డిపో నుండి ముక్త్యాలకు 25కు పైగా బస్సులు నడిపారు.బస్సుల తోబాటు ప్రైవేట్ వాహనాలు,ద్విచక్ర వాహనాలపై వచ్చే భక్తులతో రోడ్డుపై విపరీతంగా రద్దీ పెరిగింది.ట్రాఫిక్ సమస్య పరిష్కరించడం కోసం సిఐ వెంకటేశ్వరరావు తన సిబ్బందితో బాగా శ్రమించాల్సి వచ్చింది. కేసీపీ సిమెంట్స్ వారు భక్తులకు మంచినీరు,మజ్జిగ అల్పాహారం అందించారు.అలాగే కోటిలింగాల హరిహర క్షేత్రంలో శ్రీ కామాక్షి సుందరేశ్వర స్వామి వారిని దర్శించడానికి భక్తులు పోటెత్తారు..నందిగామ మండలంలోని దాములూరు కూడలి క్షేత్రంలో సంగమేశ్వర క్షేత్రంలో స్వామివారి దర్శనంకోసం భక్తులు బారులు తీరారు.కట్టలేరులో పుణ్యస్నానాలకు వచ్చే భక్తులతో కిటకిటలాడింది.

## శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో
# ఘనంగా మహా శివరాత్రి

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 26 సూర్య న్యూస్** స్థానిక పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయంలో మహాశివరాత్రి పర్వదినం ఆలయ ఈవో కె రామచంద్రాచార్యులు,






ఆలయ చైర్మన్ కొత్తమిద్దె రఘురామి రెడ్డి మరియు ధర్మకర్తల మండలి సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహిం చారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం ఆలయంలో తెల్లవారుజామున స్వామి వారికి సుప్రభాత సేవ, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చనలు, రుద్రహోమం, బ్రహ్మశ్రీ విద్వాన్ సొట్ట సాంబమూర్తి వ్యాఖ్యానంతో కూడి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం, రాత్రి 7 గంటలకు శ్రీ గణేష్ కోలాట బృందం వైఎంఆర్ కాలనీ సరస్వతీ విద్యా మందిరం వారిచే కోలాటం, శివపార్వతులకు ప్రొద్దుటూరు తిరువీధులలో గ్రామోత్సవం, 8 గంటలకు కొవ్వూరు రమేష్ రెడ్డి, ధర్మపత్ని జయమ్మ వారిచే భక్తులకు అల్పాహారం, తిరుపతి వాస్తవ్యులు మధు మధుర గాయని ఆల్ ఇండియా రేడియో టీవీ కథకురాలు ఎమ్ పూర్ణ భాగవతారనిచే గొప్ప హరికథ గానం, 10 గంటలకు లింగోద్భవ కాలమునందు స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము మరియు లక్ష బిల్వార్చన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించి తరించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి, అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

**కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే...**

కాగా అగస్త్యేశ్వరాలయంలో ఉభయదారులు మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన గంగా గౌరీ సమేత అగస్త్యేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పాల్గొని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పండితులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందించారు.

## ముక్కంటి వలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన
# పారిశ్రామికవేత్త రాజనాల చంద్రశేఖర్

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 26 సూర్య న్యూస్:** మండల పరిధిలోని వెంగమ్మ రాజపూర్ గ్రామం సమీపంలో ఉన్న రాజు పోడు సమీపంలో ఉన్న రామలమ్మ కాలువ శివాలయంలో



కొలువైయున్న శివునికి ముగ్గురాయి పారిశ్రామికవేత్త రాజనాల చంద్రశేఖర్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంత రాజంపేట గ్రామ ప్రజలు రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అపరమ శివుని మనసారా కోరుకుంటున్నట్లు మీడియా వేదిక తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజనాల చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శివ నామస్మరణతో మార్మోగిన శివాలయాలు

**పామిడి ఫిబ్రవరి 26 సూర్య న్యూస్** అత్యంత ప్రీతమైన శివుని భక్తులకు మహా శివరాత్రి అంటే ఎంత ప్రీతికరమైన పండుగ ఈ సందర్భంగా పట్టణము మండలంలో ఉన్నటువంటి శివాలయాలు అన్ని భక్తులతో శివనామస్మరణలతో శంభో శంకర శంభో శంకర మోగిపోయేలా భక్తులు నామస్మరణం చేశారు ఎందుకంటే మహాశివరాత్రి అంటే హిందువులకే కాక ముస్లింలు కూడా అత్యంత ఆరాధ్య పండుగ ఏదైనా ఉందా అంటే మహాశివరాత్రి అందులో భాగంగానే పామిడి పట్టణంలో ఉన్నటువంటి శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయంలోఆలయ అధికారి కృష్ణయ్య ప్రధాన అర్చకుడు రాము స్వామి ఆధ్వర్యంలో అభిషేకాలు అర్చనలు చేయడమే గాక ప్రతి వచ్చిన భక్తునికి అర్చనతోపాటు అభిషేకాలు చేయిస్తూ ప్రతి ఒక్కరికి తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం ప్రధాన అర్చకుడు రామేశ్వర స్వామి మాట్లాడుతూ ఇక్కడ ఉన్నటువంటి దేవాలయం శ్రీకృష్ణదేవరాయల కాలం నుండి ప్రజల మహిమగల మహానుభావుడు శ్రీ భోగేశ్వర స్వామి ప్రసిద్ధిగాంచిన గతంలో ఇక్కడ ఉన్న శివలింగానికి నాగుపాము చుట్టూ వేసుకునడం వల్ల ఈ గ్రామాన్ని పాము ముడి అని పిలిచేవారు కాలక్రమేనా ఇప్పుడు ఈ గ్రామాన్ని పామిడి అని పేరు వచ్చినది



అందుకోసమే ఇక్కడ శ్రీకృష్ణదేవరాయల కాలం నుంచి ఇతర రాష్ట్రాల నుంచి కూడా స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తాదులు వస్తుండటం ఆనవాయితీగా వస్తుంది ఎవరైనా ఇక్కడ ఉన్నటువంటి శివాలయాన్ని దర్శించుకున్న తో మహాశివరాత్రి రోజు ఏవైనా కోరికలు ఉన్నా నెరవేరటం భక్తులు విశ్వాస నమ్మకమని తెలియజేశారు స్వామివారిని దర్శించుకునేందుకు వందలాదిమంది భక్తులు బారులు తీరారుని తెలియజేశారు.

సూర్య
గురువారం 27 ఫిబ్రవరి, 2025

## ఘనంగా తలకోన శ్రీసిద్దేశ్వర స్వామి
# మహాశివరాత్రి ఉత్సవాలు

**తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామిని దర్శించుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కుటుంబ సభ్యులు**

**పూర్ణకుంభ స్వాగతం పలికిన ఈవో ఆలయ కమిటీ అర్చకులు**

**చిన్న గొట్టిగల్ ఫిబ్రవరి 26 సూర్య న్యూస్ :** మహాశివరాత్రి ఉత్సవాల్లోతలకోన సిద్దేశ్వర స్వామిని దర్శించుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కుటుంబ సభ్యులు పూర్ణకుంభ





స్వాగతం పలికిన ఈవో తలకోన ఆలయ కమిటీ మరియు అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు శ్రీ సిద్దేశ్వర స్వామి వారిని దర్శించుకున్నా ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులను దుశా ల్వాతో సత్కరించి అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు పంపిణీ చేస్తున్న మంచినీరుఅన్నదాన కార్యక్రమాన్ని పరిశీలించారు. అంతేకాకుండా భక్తులు స్వామి వారిని దర్శించు కొనుటకు వెళుతున్న భక్తులను క్యూలైన్లు లైన్లో ఎక్కువ సమయం నిల్చుకోకుండా త్వరగా దర్శన భాగ్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా చిన్న గొట్టిగల్లు మండలం రంగన్న గారి గడ్డ గ్రామానికి చెందిన స్వర్గీయ జడ్పీ మాజీ చైర్మన్ వలసారెడ్డి సిద్ధారెడ్డి కుమారులు తలకోనకు విచ్చేయుచున్న భక్తులకుప్రతి ఏటా నిత్యం రుచికరమైన భోజనాలతో పాటు ఈ ఏడాది తలకోనకు విచ్చేయుచున్న భక్తులకు మరియు శ్రీ కొల్లాపూర్ అమ్మ ఆలయానికి వచ్చే భక్తులకుచెట్టే వారి పాలెం గ్రామంలో వెలసిన బండ కొండ శివాలయం ఆలయానికి మరియు రొంపిచర్ల కట్ట కింద శివాలయం ఆలయానికి వచ్చే భక్తులకు ఈ ఏడాది 50,000 వేలు రుచికరమైన లడ్లు పంపిణీ చేసినట్లు వలస రెడ్డి శివ ప్రసాద్ రెడ్డి తెలిపారు. అంతేకాకుండా భాకరాపేట రూరల్ సిఐ ఇమ్రాన్ భాష ఆధ్వర్యంలో తలకోనకు విచ్చేయుచున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సోమనాథ్ రెడ్డి ఈవో రవీంద్ర రాజు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసిన సిబ్బంది



**తాళ్ళపూడి ఫిబ్రవరి 26 సూర్య న్యూస్ :** మండలంలోని తాళ్లపూడి గ్రామంలోని 3 పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది వారి మెటీరియల్ తో చేరారు ఈ సందర్భంగా రేపు జరగనున్న గ్రాడ్యుయేట్ ఓటరు ఎన్నికకు సంబంధించి సర్వం సిద్ధం చేసినట్లు తహసీల్దార్ భారతి అన్నారు ఈ మొత్తం కార్యక్రమాన్నికి ఏ.ఎస్. ఓ మానిటర్ చేసారు ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు ప్రకాష్, ఇబ్రహీం, లీలావతి మరియు రూట్ అధికారి రామకృష్ణ పాల్గొన్నారు .

### మహా శివరాత్రి సందర్బంగా కొండపర్వ శివాలయం దగ్గర
## ఉచిత పులిహూర పంపిణీ

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 26 సూర్య న్యూస్** తిరువూరు లోప్రతీ సంవత్సరం లా నే ఈ సంవత్సరం కూడా తిరువూరు రాజస్థాన్ హొటల్ ఎదురుగా ఉన్న శ్రీ సాయి అయ్యప్ప



మెడికల్స్ అధినేత మోదుగుల రవిచంద్రా రెడ్డి పేరుమీద వారి కుమారుడు అంజిరెడ్డి కుమార్తె జూహితా రెడ్డి, శ్యామ్ కుమార్ రెడ్డి,చిన్ను, మణికంఠ రెడ్డి సహకారం తో పరిపూర్ణ సేవా సంస్థ ఆధ్వర్యంలో కొండపర్వ గ్రామం లో శివాలయం దగ్గర ఒక క్వింటా పులిహొర, మజ్జిగా, వాటర్ పాకెట్స్ ఉచితంగా పంచి వారి ఉదారత ను చాటుకున్నారు. ఎండాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో భక్తులు సేద తీరేందుకు వీలుగా టెంట్ వేసి కుర్చీలు ఏర్పాటు చేసారు. ఈ మంచి కార్యక్రమానికి తిరువూరు సబ్ ఇన్స్పెక్టర్ కే జీ బి వి సత్యన్నారాయణ, సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు సహకరించారు. ఈ కార్యక్రమం లో సమైక్య ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెద్దవరపు సత్యనారాయణ, సెక్రటరీ రాంబాబు హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ ప్రసిడెంట్ నరేష్, పరిపూర్ణ సేవాసంస్థ వ్యవస్థాపకులు సిరికొండ నాగేశ్వరావు, వరలక్ష్మి, విసన్నపేట కి చెందిన మేడ కమలాకర్, పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక విద్యా బోధన ఉచితంగా రాదు

**ప్రభుత్వ ఖాజీ జాఫర్ సాదిక్**

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 26 సూర్య న్యూస్** ఇహపర లోకాలలో సాఫల్యం పొందేందుకు ప్రతి ఒక్క ముస్లిం సోదర సోదరీమణులు ఆధ్యాత్మిక విద్యా కలిగి ఉండాలని ఆళ్లగడ్డ ప్రభుత్వ




ఖాజీ మహమ్మద్ జాఫర్ సాదిక్ పేర్కొన్నారు బుధవారం ఆళ్లగడ్డ పట్టణంలోని డాక్టర్ రామలింగారెడ్డి ఫంక్షన్ హాల్ లో హాలియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఇస్లామిక్ ఆధ్యాత్మిక ప్రవచనాలు ఖురాను సూక్తులు ప్రవక్త మహమ్మద్ సల్లహుల అలైహి వసల్లం వారిపై కీర్తనలు తదితర అంశాలపై జిల్లా స్థాయిలోని 12 మండలాలకు చెందిన ఇస్లామిక్ విద్యార్థి విద్యార్థులకు పోటీలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆళ్లగడ్డ మండల ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ జాఫర్ సాదిక్ పుంగనూరు దారులు హుదా ప్రిన్సిపల్ మౌలానా సర్ఫుద్దీన్ 20వ అవార్డు కౌన్సిలర్ హుస్సేన్ భాష అపోస్మా ఆళ్లగడ్డ యూనిట్ అధ్యక్షుడు టి అమిర్ భాషలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇస్లామిక్ ధార్మిక విద్య ఉచితంగా రాదని పరలోకంలో ఉన్నత స్థానం పొందేలా బోధించే ఇస్లామిక్ ధార్మిక పండితులకు వేతనాలు సరిపడా చెల్లించి ఇస్లామిక్ విద్యను పొందాలని సూచించారు అనంతరం పోటీలో ప్రతిభ చాటిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ట్రోపీలు అందజేశారు అలాగే ప్రముఖ సామాజిక కార్యకర్త జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాళ్ళ భాషా మాట్లాడుతూ ఇస్లామిక్ ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న హదీయా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ వారు నిర్వహిస్తున్న ఇస్లామిక్ ధార్మిక కార్యక్రమాల వల్ల ఎంతో మంది తల్లితండ్రులు తమ పిల్లలకు ఇస్లామిక్ విద్యతోపాటు ఇస్లామిక్ సంప్రదాయాలు పద్ధతులు నేర్చుకుని సమాజానికి ఉన్నతమైన పౌరులను అందజేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు ఇస్లామిక్ ధార్మిక పండితులు మౌలానా ఇర్షాద్ అహ్మద్ ఆఫీస్ సద్దాం హుస్సేన్ ఆఫీస్ ఉస్మాన్ భాష ఆఫీస్ కందుకూరు సాదిక్ తదితరులు అలీమ్లా ఆఫీసులో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలుష్యంతో రక్తంలో తగ్గుతున్న ఆక్సిజన్- తగ్గిన సంతాన ఉత్పత్తి..!

**పరిశ్రమల కాలుష్య నివారణకు చర్యలుశూన్యం...!**

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 27 సూర్య న్యూస్.** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని కాలుష్య సమస్యల వలన పరిసర గ్రామాల ప్రజలలోని రక్తంలో ఆక్సిజన్ శాతం తగ్గి సంతాన ఉత్పత్తికి అవరోధంగా మారింది. మండలంలోని సిమెంటు పరిశ్రమల వల్ల కెమికల్ రసాయనక పరిశ్రమల కారణంగా పొగ, రసాయనాలు తదితర వ్యర్థలతో ప్రజల విలవిలలాడుతున్నారు. పరిశ్రమల నిర్వాహకులు వ్యర్థాల నియంత్రణలో నిర్లక్ష్యంగా వ్యవహరి స్తుండడంతో ప్రజల రోగాల బారిన పడి అనేక అగచాట్లకు గురి గురవుతున్నారు. పరిశ్రమల వల్ల వెలువడే దుమ్ము , పొగ, మరియు రసాయన పరిశ్రమల ద్వారా. అనునిత్యం విడుదల అయ్యే పొగ, వ్యర్థాలు వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు మహిళలు, శ్వాస కోసం చర్మవ్యాధులు. యుక్త వయసులో ఉన్న వారిలో శరీరంలో ఉన్న రక్తంలో ఆక్సిజన్ శాతాన్ని తగ్గించి వేయడం వల్ల సంతాన ఉత్పత్తిని తగ్గించటం. మరికొందరిలో పక్షవాతం వంటి సమస్యలు ఈ ప్రాంతంలో ఆశించిన రీతిలో పిల్లలు జన్మించడం లేదు. మరి కొందరు చిన్న వయసులోనే కంటి చూపును కోల్పోతున్నట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమలలో పనిచేసే సమయంలో వాటి ద్వారా వచ్చే పొగ వల్ల వాహనాలను నడిపేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారు, పరిశ్రమలు ఉన్న పరిసర ప్రాంతాలైన రాంకో సిమెంట్, వేదాద్రి సిమెంట్, ముక్తేశ్వరపురం కెసిపి సిమెంట్ బుధవాడ అల్ట్రాటెక్ సిమెంట్. తదితర గ్రామాల్లో పరిశ్రమల వ్యర్థాల వల్ల.




పంటలు కూడా సక్రమంగా పండటం లేదని రైతులు వాపోతున్నారు. పరిశ్రమల నుండి వచ్చే వ్యర్థాలను వేరుగా స్వీకరించిన వాటిని గోతులు తీసి, వాటిని పూడ్చి వేయాలి. అయితే ఎక్కడ అలాంటి పనులు. జరగటం లేదు రహదారులు పక్కనే గుట్టల గుట్టలుగా వ్యర్థాలను పడి వేస్తూ ఉండటంతో, దుర్వాసన భరించలేక అనేక ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొంటున్నారు. దీనికి తోడు పరిశ్రమల నుండి వచ్చే వ్యర్థాలను కాలువ రూపంలో బహిరంగ ప్రదేశాల్లో కి వదులుతుండటతో పరిసర ప్రాంతాల్లోని చెట్లు కూడా, ఏమాత్రం ఎదుగుదల లేక పోతున్నాయి. అధికారులు కాలుష్య నివారణకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెబుతూ, కేవలం సమావేశాలకి పరిమితం అవుతున్నారు అనేది విమర్శలు బహిరంగనా వినబడుతున్నాయి ఏ ఒక్క పరిశ్రమను కూడా కాలుష్య నియంత్రణీ మండలి అధికారులు తనిఖీ చేసిన దాఖలాలు లేవు అధికారులు తనిఖీ చేసి వాటి ద్వారా వచ్చే పొగ, రసాయన రసాయన వ్యర్థలను ఏ విధంగా నియంత్రిస్తారు అన్న, పరిశీలించిన దాఖలాలు లేవు. కేవలం పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసే అనుమతులు కోసం, నిర్వహించే. సమావేశాలకు మాత్రమే హాజరయ్యి అనంతరం ఇటువైపు కన్నెత్తి చూడటం లేదని ప్రజల నుండి విమర్శలు బహిరంగంగానే వినబడుతున్నాయి. పరిశ్రమలు ఏర్పాటు సమయంలో యాజమాన్యాలు గ్రామాలను దత్తత తీసుకుంటామని చెబుతూ, అనంతరం వాటి గురించి పట్టించుకోలేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇక ప్రజాప్రతినిధుల విషయానికొస్తే ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే వారితో మమేకమై పరిశ్రమల నుండి వచ్చే కాంట్రాక్ట్ పనులను కైవసం చేసుకుని ప్రజల బాగోగులను గాలికి వదిలేస్తున్నారు అన్న విషయం బహిరంగ రహస్యమే, అధికారుల ఉదాసీనత కారణంగా పరిశ్రమల. ద్వారా వచ్చే దుమ్ము, దూళి పొగ, వ్యర్థాలతో ప్రజల ఆరోగ్య సమస్యలతో పాటు రైతులు పండించిన పంట చేతికి అందే పరిస్థితి లేదని రైతులు. ఆయా గ్రామాల రైతు, కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఎప్పటికైనా అధికారులు ప్రజలను దృష్టిలో ఉంచుకొని పరిశ్రమలు ఏర్పాటు మరియు అనుమతుల విషయంలో దృష్టి గులో ఉంచుకొని కాలుష్యం నుండి. వ్యర్థాలు వల్ల ప్రజలను కాపాడాలని ఆయా గ్రామాల ప్రజల కోరుతున్నారు.

### మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో పెనుగొండ నియోజకవర్గం
# అభివృద్ధికి పరుగులు

**గోరంట్ల కూటమి ప్రభుత్వం నాయకులు**


**గోరంట్ల ఫిబ్రవరి 26 సూర్య న్యూస్** రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్ సవిత ఆధ్వర్యంలో పెనుకొండ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు



పెడుతోంది,రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రి ఎస్ సవిత ఆదేశాల మేరకు గోరంట్ల మండలంలోని బీసీ,కస్తూరిబా గిరిజన గాంధీ బాలికల పాఠశాల, ఎస్సీ, బూదిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,గౌనివారి పల్లి పాఠశాలలకు మంత్రి చొరవ,కృషితో మహర్దశ సంతరించుకొంది, కేవలం గోరంట్ల మండలంలోని 3 హాస్టళ్లకు,రెండు పాఠశాలలకు రెండు కోట్ల 14 లక్షల నిధులు విడుదల చేసి మౌలిక వసతులతో పాటు రిపేరీలు ప్రహరీ గోడలు పెయింటింగ్ వివిధ పనులను వేగవంతంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మంత్రి ఆదేశాలతో కూటమి నాయకులు బుధవారం జరుగుతున్న పనులను పరిశీలించారు. నాణ్యతగా పనులు చేయాలని కాంట్రాక్టర్లకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు,బీసీ బాలుర హాస్టల్ కు 24 లక్షల 90 వేలు,ఎస్సీ హాస్టల్ కు 20 లక్షల 89 వేలు,కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలకు కోటి 51 లక్ష లు,బూతులు జిల్లా పరిషత్ హై స్కూల్ కు 7 లక్షల 50 వేలు, గౌని వారి పల్లి పాఠశాలకు 5 లక్షల రుపాయలు నిధులు విడుదల చేశారు, ఈ కార్య క్రమంలో కూటమి నాయకులు బాలకృష్ణ చౌదరి, మాజీ సర్పంచ్ నరేష్, నిడి మామిడి, నిమ్మల శ్రీధర్,గిరిధర్ గౌడ్,వేణుగో పాల్ రాయల్, జయరామ్,బిజెపి మండల కన్వీనర్ లక్ష్మీ నారాయణ, బొట్టు శ్రీనివాసులు,పచ్చ అశోక్,హరి,వెంకట రెడ్డి,ప్రకాష్, ఉమర్ ఖాన్, శ్రీనివాసులు,చాంద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## బహుమతిని అందజేసిన జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ చెన్నకేశవరెడ్డి

**పామిడి ఫిబ్రవరి 26 సూర్య న్యూస్** మండల పరిధిలో వంకరాజు కాలువ సమీపాన ఎర్రి తాత రథోత్సవం కొన్ని సంవత్సరాల నుండి జరుగుతున్నది రథోత్సవం సందర్భంగా రాతి



దూలాల పోటీలు నిర్వహిస్తున్న సంగతి అందరికీ తెలిసిన ఈ సంవత్సరం కూడా రాతిదూలం పోటీలు నిర్వహించారు ఈ పోటీలలో పాల్గొన్న వారికి జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ చెన్నకేశవరెడ్డి చేతులు మీదుగా పదివేల రూపాయలు బహుమతిని అందజేశారు అనంతరం చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ గత జన్మలో చేసుకున్న పుణ్యమే ఈ రథోత్సవంలో బహుమతిని అందించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరసింహ ,పట్టణ అధ్యక్షుడు నాగూర్ ఈశ్వర్ రెడ్డి,రామచంద్ర, సుధాకర్, శివ యాదవ్,నగేష్ యాదవ్, బోర్ల పుల్లయ్య, గొర్ల సుంకన్న,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### శ్రీ లక్ష్మి నారాయణ స్వామి ఆలయంలో
# మహాశివరాత్రి వేడుకలు

**గుంతకల్లు ఫిబ్రవరి 26 సూర్య న్యూస్ :** శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానం నందు మహాశివరాత్రి మహా వైభవంగా కన్నుల పండుగగా పవిత్ర నదుల నుండి సేకరించిన గంగా





జలములతో గంగా యమునా సరస్వతి త్రివేణి సంగమం మానస సరోవరం మహా కుంభమేళా జలం తీర్థములతో భక్తుల చేతుల మీదుగా దేవస్థానంలో ఏర్పాటుచేసిన శివలింగం నర్మదా మధు వర్ణ లింగం సాలిగ్రామ్ గ్రామం కాశీ శివలింగానికి అభిషేకాలు ఆలయ వ్యవస్థాపకులు తలారి పరుశురాముడు శకుంతలమ్మ దంపతులచే మహా అద్భుతంగా పూజా కార్యక్రమంలో తీర్థప్రసాదాలుతో మహా వైభవంగా జరిగింది. అనంతరం పరశురాముడు మాట్లాడుతూ పరబ్రహ్మ స్వరూపాలు అయినా శివుడు విష్ణు శివ కేశవులు మనకు ఆరాధనీయులు ఆదర్శప్రాయులు ఎలా జీవించాలో ఏం సాధించాలో వారు చెప్పకనే చెబుతున్నారు. ఇహ పరసాధన జీవిత పరమార్థం ఆ పరమార్థం తెలుసుకొని జీవితాన్ని స్వార్థకం చేసుకోవడం మానవ ధర్మం జన్మ కర్మలను శాసించేది సంస్కారం సంస్కారానుసారం కోరికను కలుగుతాయి కోరికలను బట్టి జీవితాలు కొనసాగుతాయి కోరికలు రెండు రకాలు భౌతికమైన కోరిక, అలౌకికమైన ఆకాంక్ష అలౌకికమైన కోరికలు అంటే సంతోషంగా జీవించడానికి కలిసి వచ్చే సంపద కీర్తి సంఘంలో పరపతి ఆధిపత్యం అధికారం మొదలైంది తరిగిపోయే సంపద మరుగున పడే పేరు ప్రతిష్టలు అరిగిపోయే పరిపత్తి అడుగంటే ఆదిత్యం కూలిపోయే అధికారం నీటి వల్ల మనం పొందగలిగిందల్లా క్షణకమైన సుఖం తాత్కాలికమైన మానసిక ఉల్లాసం అలాగే మహాశివరాత్రి పురస్కరించుకొని అద్భుతంగా భక్తులందరూ శివరాత్రి ఉత్సవాలు జాగరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు శంకర్ మురారి, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు అన్న ప్రసాద వితరణ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

### అగ్ని ప్రమాదంలో...
# మహిళకు గాయాలు

**రుద్రవరం ఫిబ్రవరి 26 సూర్య న్యూస్** మండలంలోని పెద్ద కంబలూరు గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి అనే మహిళకు అగ్నిప్రమాదంలో గాయాలయ్యాయి. గ్రామస్తులు వివరాల మేరకు పెద్ద కంభలూరు గ్రామానికి చెందిన ఆదిలక్ష్మిని ఎర్రగుంట గ్రామానికి ఇచ్చి వివాహం చేశారన్నారు. అయితే వీరు గ్రామానికి పండుగకు వచ్చి ఇంటిదగ్గర సలిమంట వేసుకొని చలి కాచుకుంటుండగా ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి ఆమెకు గాయాలు అయ్యాయన్నారు. దీంతో వెంటనే ఆమె భర్త ఓబులేసు రుద్రవరం 108 వాహనానికి సమాచారం అందించగా వారు వచ్చి ఆమెకు ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

### కృష్ణా జిల్లా ప్రజలందరికీ మహాశివరాత్రి...
# శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ-గంగాధరరావు









**కృష్ణా /బ్యూరో మచిలీపట్నం ఫిబ్రవరి 26సూర్య న్యూస్ :** యనమలకుదురు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు ఐపిఎస్ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు ఐపిఎస్ కృష్ణాజిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. శైవ క్షేత్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పోలీసు అధికారుల ద్వారా తెలుసుకుంటూ, ఎలాంటి అసౌకర్యానికి తావు లేకుండా చూడాలని దిశా నిర్దేశం చేశారు. ఎస్పీ ప్రత్యక్షంగా యనమలకుదురు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద బందోబస్తు ఏర్పాటులను పరిశీలించి, పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. దర్శనానికి వచ్చిన భక్తులతో మాట్లాడి అక్కడ ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూభక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని పోలీసు అధికారులకు తెలియజేశారు. ఆలయ పరిసరాలు, సందర్శించి ,దర్శనానికి వచ్చే భక్తులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని తెలిపారు. దర్శనం నిమిత్తం వచ్చే భక్తులకు కొరకు క్యూ లైన్లు పక్కగా నిర్వహించాలని ఆలయం లోపల భక్తుల ప్రవేశం, మరల తిరిగి వెళ్లే మార్గాల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. దర్శనానికి వచ్చే భక్తుల వాహనాలు నిలిపే పార్కింగ్ ప్రాంతాలలో వాహనాలు గ్రామ పద్ధతిలో నిలిపేయాల చూడాలని , ట్రాఫిక్ అంతరాయం లేకుండా . క్రమబద్ధీకరించాలని ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ పటిష్టంగా బందోబస్తు నిర్వహించి ప్రశాంత వాతావరణంలో శివరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని తెలిపారు.

ఇస్కాన్ అహోబిలం ఆధ్వర్యంలో

## శ్రీ అహోబిలం లక్ష్మీనరసింహస్వామి

# పార్వేట మహోత్సవం

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 26 సూర్య న్యూస్** మండలంలోని ఇస్కాన్ అహోబిలం హరినగరం దగ్గర బుధవారం నాడు శ్రీ అహోబిలం నరసింహస్వామి పార్వేట మహోత్సవం



నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ అహోబిలం ఇన్చార్జి చంద్రకేశవ దాసు తెలిపారు స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నేడు సాయంత్రం ఐదు గంటలకు ఇస్కాన్ భక్తులచే కీర్తనలు 6 గంటలకు తులసి హారము 6 45 నిమిషాలకు నరసింహ స్వామి కీర్తనలు 7 గంటలకు అతిధులకు సత్కారము అనంతరం భోజన ప్రసాదం 7:30కు ముఖ్య అతిథులచే ప్రవచనాలు 8 గంటలకు వీర మోహన్ నాగసానిపల్లి సంగీతం భరత్ కుమార్ ఆధ్వర్యంలో సత్యమ్మ తల్లి చాగలమరి భజన బృందం చే చెక్కభజన కార్యక్రమం ప్రదర్శన 12:30 గంటలకు లక్ష్మి నరసింహ స్వామికి ఇస్కాన్ భక్త బృందం వారిచే కీర్తనలు పూలు మరియు దీప హారతులతో ఆహ్వానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు 27వ తేదీ ఉదయం నాలుగు గంటలకు మంగళహారతి ఐదు గంటలకు ఇస్కాన్ భక్త బృందం భక్తులచే అంగరంగ వైభవంతో లక్ష్మీనరసింహస్వామి అహోబిలం ప్రయాణము సాగుతుందన్నారు ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## శివుని అనుగ్రహంతోనే రాష్ట్రాభివృద్ధి సాకారం

**కృష్ణా /బ్యూరో మచిలీపట్నం ఫిబ్రవరి 26 సూర్య న్యూస్ :** మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర





శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ దుర్గా ఘాట్ వద్ద కృష్ణా నదిలో మహాశివరాత్రి పుణ్యస్నానం చేసి, పితృదేవతలకు తర్పణాలు పిండప్రదానం గావించారు. అనంతరం ముత్యాలం పాడులోని రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో అభిషేకార్చన కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి మహాశివుని ఆశీస్సులు అందించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ పర్వదినాన ఉదయాన్నే లేచి నదీ తీరప్రాంతాలలో స్నానాలు చేసి పితృదేవతలకు తర్పణ పిండ ప్రదానాలు చేస్తారని, లింగోద్భవ కాలం వరకు ఉపవాస దీక్ష చేసి పరమశివుని భక్తితో కొలుస్తారని తెలిపారు. ఆ యొక్క పరమశివుని అనుగ్రహం రాష్ట్ర ప్రజలందరిపైన ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి భగవంతుడు ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరికి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి కొత్త నాగేంద్ర కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు వాటపల్లి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి



**హలహర్వి ఫిబ్రవరి 26 సూర్య న్యూస్** వాల్మీకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని విఆర్ పిఎస్ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు అన్నారు.బుధవారం హలహర్వి మండలం వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల కల్పించాలని ప్రజాస్వామ్య పద్ధతిలో రాస్తారోకోలు ధర్నాలు చేపట్టిన వాల్మీకులైన గుర్తించడం లేదన్నారు.వెంటనే కూటమి ప్రభుత్వం పార్లమెంట్లో తీర్మానం చేసి ఎస్సీ రిజర్వేషన్ల బిల్లు కల్పించాలన్నారు.కూటీమి ప్రభుత్వం వాల్మీకిలకు మంత్రి పదవి ఒక్కరూకి ఇవ్వలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో సిన్నప్ప ,కృష్ణ, మల్లికార్జున, దళావాయి సుంకన్న, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.మార్చి 03 న తేదీన జరిగే వాల్మీకి ఛలో కలెక్టరేట్ వాల్మీకి ముద్దు బిడ్డ లు విజయవంతం చేయాలని కోరారు.

## మహాశివరాత్రి వేడుకలు

# విభిన్న శివలింగాలు

**అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలోభక్తులను ఆకట్టుకున్నాయి**

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 26సూర్య న్యూస్** కాకినాడ రామారావు పేట లోని అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని



శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు. బుధవారం మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలోని శివలింగానికి పాలు, పండ్లు రసాలు, సుగంధ ద్రవ్యాలతో చేసిన అభిషేకాలను భక్తులు తిలకించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో, కమిటీ సభ్యులు మాట్లాడుతూ హర హర శంభో శంభో శంకర అంటూ శివనామ స్తోత్రాలతో మారుమోగుతున్న గుండం శివాలయం మహా శివరాత్రిని పురస్కరించుకుని బోలా శంకరుడు శివుడిని భక్తులు బ్రహ్మ ముహూర్తమున మేల్కొని తల స్నానం ఆచరించి భక్తి శ్రద్ధలతో అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి శివాలయం చేరుకొని అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు చేసి తన్మయత్వం చెందారు. మహా దేవుడు లింగం రూపంలో ఉన్న మహనీయుడుకి మహా శివ రాత్రి అంటే ప్రీతికరమైనది శివ రాత్రి ఉపవాసం దీక్షలు చేస్తే శంకరుడు అన్ని పాపాలను హరించి పుణ్యలోకాలను ప్రప్తిస్తాడని అందుకే ప్రతి ఒక్కరు శివరాత్రి ఉపవాసం దీక్ష చేస్తుంటారని వేలాది మంది భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు లావణ్య హరి ప్రసాద్, కే దేవి శ్రీనివాసు, భాస్కరు, సతీష్, కొండపల్లి భరత్, కొండపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నంది వాహనాధీశా నమోస్తుతే

**మహానందిశ్వరాడికి మహా రుద్రాభిషేకం**

**మహానంది ఫిబ్రవరి 26 సూర్య న్యూస్ :**







మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ కామేశ్వరి దేవి, శ్రీ మహానందీశ్వర స్వామి వారు బుధవారం రాత్రి నంది వాహనంపై కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. ఈవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు రవిశంకర్ అవధాని, రుత్వికుల బృందం ఉదయం నుంచి రాత్రి వరకు విశేష పూజలు చేశారు. ఉదయం స్వామి అమ్మవారు రావణ వాహనంపై కొలువై ఆలయ ప్రాంగణంలో విహరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరఫున తిరుమల దేవస్థానం అధికారులు శ్రీ మహానందీశ్వర స్వామి వారి కళ్యాణము కొరకు పట్టు వస్త్రాలు సమర్పించారు. రాత్రి మహానందీశ్వర దంపతులు నంది వాహనంపై అశేష భక్త జనం మధ్య విహరిస్తూ భక్తులకుఆధ్యాత్మికానందాన్ని కలిగించారు. అర్ధరాత్రి లింగోద్భావ సమయంలో శ్రీ మహానందీశ్వర స్వామికి మహా రుద్రాభిషేకం వైభవంగా నిర్వహించారు. కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు రవిశంకర్ అవదాని, ప్రధాన అర్చకులు అర్జున్ శర్మ ఆధ్వర్యంలో పండితులు, రుత్వికులు గంధ, చందన, విశేష ద్రవ్యాలతో అభిమానం మహానందిశ్వరునికి మహా రుద్రాభిషేకం చేశారు. అనంతరం స్వామివార్లకు కల్యాణోత్సవం కనులు పండుగ సాగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ వై బదు, సుబ్బారెడ్డి, శశిధర్ రెడ్డి, లక్ష్మయ్య, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైస్ ఛాన్స్ లర్ల రాజీనామాలపై...


## కూటమి ప్రభుత్వ కుట్రలు

**ఆధారాలతో సహా నెల్లూరు లో జరిగిన పాత్రికేయ సమావేశంలో బహిర్గతం**

**ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి**

**నెల్లూరు ఫిబ్రవరి 26 సూర్య న్యూస్** శాసనమండలిలో విద్యారంగ సమస్యల పై ప్రస్తావించగా కూటమి ప్రభుత్వ సభ్యులు మూకుమ్మడిగా తమపై దాడి చేసే ప్రయత్నం






చేశారన్నారు అని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.వైస్ ఛాన్స్ లర్ల రాజీనామాలపై కూటమి ప్రభుత్వ కుట్రలు ఆధారాలతో సహా నెల్లూరు లో జరిగిన పాత్రికేయ సమావేశంలో బహిర్గతం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శాసనమండలిలో కూట మి ప్రభుత్వ సభ్యుల తీరు బాధాకరమన్నారు. తమపై ఎలాంటి దాడులు చేసిన.. ప్రజా సమస్యలపై గళమెత్తడంలో వైయస్ఆర్సీపీ ఎప్పటికీ వెనకడుగు వేయదని తెలియజేశారు. అలాగే తాను టీచర్ ఎమ్మెల్సీగా.. విద్యారంగా, ఉపాధ్యాయ సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించడంలో ఎక్కడ వెనక్కు తగ్గేది లేదన్నారు.రాజ్యాంగబద్ధమైన వైస్ ఛాన్సర్ల వ్యవస్థలో కూటమి ప్రభుత్వం వేలు పెట్టి ఉన్నత విద్యా మండలి విలువలను, బజార్లో పెట్టిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండు నెలల్లోనే 17 మంది వైస్ ఛాన్స్ లర్ల ను బెదిరించి ఒత్తిడి చేసి వారి చేత రాజీనామాలు చేయించారని చెప్పారు. రాష్ట్ర గవర్నర్ ఆమోదంతో నియమించే యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ లను అర్ధాంతరంగా తొలగించడం మంటే.. ఉన్నత విద్యా వ్యవస్థ ను అపహాస్యం చేయడమేనన్నారు.ఈ విషయంపై శాసనమండలిలో తాను మంత్రి నారా లోకేష్ ను ప్రశ్నించినప్పుడు.. నాపై టిడిపి సభ్యులు దాడి చేసే ప్రయత్నం చేశారని అన్నారు. నేను బయట పెట్టిన విషయాలపై.. ఆధారాలు చూపాలని.. మంత్రి లోకేష్ అడిగారని అన్నారు.ఈ రోజు అందుకు సంబంధించిన ఆధారాలను ఈ సమావేశం ద్వారా బయటపెడుతున్నామని తెలిపారు.వైస్ ఛాన్సర్లను బెదిరించడం.. వారిపై దాడి చేసే ప్రయత్నం చేయడం వంటి వాటికి సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు.వైస్ ఛాన్సులర్లు తమ పదవులకు రాజీనామాలు చేసే సమయంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్.. ఆదేశాల మేరకే తాము రాజీనామా చేస్తున్నట్లు తెలియజేసిన లేఖలను విడుదల చేశారు.వైస్ ఛాన్సర్ల పై దాడి, విసీలపై రాజీనామాల ఒత్తిడి.. అంటూ పత్రికల్లో వచ్చిన కథనాల పేపర్ కటింగ్ లు, మిగిలిన ఆధారాలన్నిటిని మీడియాకు అందజేశారు.వైస్ ఛాన్స్ లర్ల పై... కూటమి ప్రభుత్వం చేసిన బెదిరింపులకు.. ఇదే ప్రత్యక్ష సాక్షాలన్నారు.రేపు శాసనమండలిలో మండలి చైర్మన్ కు ఈ ఆధారాలు అందజేసి.. జ్యుడీషియరి విచారణ జరిపించాలని కోరుతామన్నారు.

టిడిపి అభిమాని నాగార్జుననాయుడు ఆహ్వానం మేరకు

## ఆయన ఇంటికి వెళ్లిన మంత్రి



**రాయచోటి ఫిబ్రవరి26 సూర్య న్యూస్** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధ వారం రాయచోటి మండల పరిధిలోని దిగువ అప్పవరం, కమ్మ పల్లెకు చెందిన టిడిపి అభిమాని నాగార్జుననాయుడు ఆహ్వానం మేరకు ఆయన ఇంటికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భేష్...సిద్ధిక్ సాబ్...భేష్

**నీట మునిగిన ఇద్దరు పిల్లలను కాపాడిన హొళగుంద పి.సిద్ధిక్ సాబ్.**

**హొళగుంద ఫిబ్రవరి 26 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక హొళగుంద ఎమ్మెల్సీ తుంగభద్ర కాలువలో ఇద్దరు పిల్లలను కాళ్లు ముఖం కడుక్కుందామని నీళ్లలో దిగి నీరు తాగుతుండగా కాలు జారి ఉన్నట్టుండి కాలువలో పడ్డారు. వారికి ఈత కూడా రాకపోవడం,కాలువలో అధికంగా నీరు ప్రవహిస్తుండటంతో వారిరువురు నీటిలో మునిగి కొట్టొకోపోతుండగా,ఆ పక్కనే పొలం పని ముగించుకుని,కాలువలో ముఖం కడుక్కుని ఇంటికి పోదామని వచ్చిన పింజారి సిద్దిక్ సాబ్ నీటిలో కొట్టుకుపోతున్న ఆ పిల్లలను చూసి వెంటనే కాలువలో దూకి వారిరువురిని గట్టుకు చేర్చారు. అలాగే ఎంతో సాహసంతో ఇద్దరిని నీటిలో నుండి లాక్కొని గట్టుకు చేర్చి వారి



ప్రాణాలను కాపాడటంతో అక్కడ ఉన్న స్థానికులంతా సిద్ధిక్ సాబ్ సాహసానికి మెచ్చుకొని ఆయనను అభినందించారు. హొళగుంద కు ఏదో పనిమీద వచ్చిన సిరుగుప్ప పిల్లలు,కాలువలో ఈత రాకుండా, నీటిలో మునిగి కొట్టుకొని పోతున్న తమను ,ప్రాణాలు కాపాడిన సిద్ధిక్ సాబ్కు సిరుగుప్ప పిల్లలు, మరియు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. అలాగే విషయం తెలుసుకున్న గ్రామస్తులు సైతం సిద్దిక్ సాబ్ సాహసానికి భేష్...అంటూ కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ నౌనేపాటయ్య స్వామి కోసం

# వంద కలశాలలతో ఊరేగింపు



**ఆలూరు పిబ్రవరి 26 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని మొలగవల్లి గ్రామంలో మహాశివ రాత్రి సందర్భంగా నౌనే పాటయ్య స్వామి ఉత్సాహ విగ్రహాన్ని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో 100 మంది చిన్నారులు హారతి కలశాలల తో పాల్గొన్నారు. ఈ ఉత్సాహ కార్యక్రమంలో డ్రమ్స్ వాయిద్యాలతో గ్రామంలో ఊరేగింపు చేశారు. గ్రామస్తులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

శ్రీ దుర్గామల్లేశ్వరులకు మంగళగిరి

## చేనేత పట్టు వస్త్రాల సమర్పణ

**విజయవాడ ఫిబ్రవరి 26 సూర్య న్యూస్** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వరులకు మంగళగిరి శ్రీ శివభక్త మార్కండేయ వంశీకులు బుధవారం ఉదయం



చేనేత పట్టు వస్త్రాలను సమర్పించారు. మంగళగిరిలో భక్త మార్కండేయ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేనేత మగ్గాలపై భక్తిశ్రద్ధలతో ఈ వస్త్రాలను ప్రత్యేకంగా తయారు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా జరిగే శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవానికి శివభక్త మార్కండేయ వంశీకులు చేనేత పట్టు వస్త్రాలు సమర్పించటం ఆనవాయితీగా వస్తుంది. ఈ సంవత్సరం ప్రధాన కైంకర్య పరులుగా ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ %డ% ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు,గుత్తికొండ ధనుంజయ రావు చేనేత వస్త్ర నివేదన చేశారు. చేనేత పట్టు వస్త్రాలు, పసుపు కుంకుమ, గాజులు, విభూది, ఫల పుష్పాలతో ఇంద్రకీలాద్రికి విచ్చేసిన వీరిని ప్రధాన రాజ గోపురం వద్ద దేవస్థానం ఉప కార్యనిర్వహణ అధికారి ఎం. రత్న రాజు, సహాయ కార్యనిర్వహణ అధికారి జె. శ్రీనివాసం తదితరులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపి చేనేత పట్టు వస్త్రాలను సమర్పించారు. తదుపరి మల్లేశ్వర స్వామి ఆలయంలో అభిషేకాలు నిర్వహించి స్వామివారికి వస్త్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో మంగళగిరి చేనేత ప్రముఖులు దామర్ల వెంకట నరసింహం, గంజి చిరంజీవి, అందే నాగ ప్రసాద్, చిల్లపల్లి మోహన్ రావు, దామర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా విలేకరి టిడిపి నాయకులుపై కేసు కొట్టివేత...

**కృష్ణా /బ్యూరో మచిలీపట్నం ఫిబ్రవరి 26సూర్య న్యూస్ :** మచిలీపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో 2019లో మచిలీపట్నం చెందిన ప్రముఖ దినపత్రిక విలేఖరి మరియు ఇద్దరు టిడిపి నాయకులు పై జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు పెట్టిన క్రిమినల్ కేసును కొట్టివేస్తూ కృష్ణాజిల్లా ఎస్సీ ఎస్టీ కేసుల విచారణ ప్రత్యేక న్యాయమూర్తి జిల్లా జడ్జి చిన్నబాబు మంగళవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం గతంలో మచిలీపట్నం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సభ్యునిగా పనిచేసిన డాక్టర్ వి. విజయనిర్మల 2019 మార్చి 9 వ తారీఖున మచిలీపట్నం కు చెందిన ప్రముఖ దినపత్రికలో స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేస్తున్న చిట్టా రవికుమార్(45) తన ఫోనుకు అసభ్యకరంగా అభ్యంతర కరంగా మెసేజ్లు పంపించి తనని అవమానపరిచారని మరియు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యుడిగా పనిచేసిన బోయిన వెంకట కృష్ణంరాజు మరియు



అతని తమ్ముడు బోయిన సతీష్ కలిసి తన మెడలో పసుపు తాడు కట్టి తిరిగి పసుపు తాడు తీసివేసి తనని అవమానపరిచారని డాక్టర్ విజయనిర్మల అప్పటి కృష్ణా జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసింది.. డాక్టర్ విజయనిర్మల ఇచ్చిన ఫిర్యాదు పై నిందితుల ముగ్గురిపై అప్పటి మచిలీపట్నం డిఎస్పి మహబూబ్ బాషా ఐపీసీ 354 ఏ 509 మరియు 67 ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ మరియు ఎస్సీ ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేసి చార్జీ దాఖలు చేశారు. ఈ కేసు విచారణలో ప్రాసిక్యూషన్ తరఫున 12 మంది సాక్షులను విచారణ చేశారు. కేసు విచారణ అనంతరం నిందితులపై నేర నిరూపణకు తగిన సాక్ష్యాలు ప్రవేశ పెట్టడంలో ప్రాసిక్యూషన్ విఫలం కావడంతో కేసు కొట్టివేస్తూ ముగ్గురు నిందితులను నిర్దోషులుగా విడుదల చేస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. నిందితుల తరఫున లంకిశెట్టి బాలాజీ, మహమ్మద్ రఫీ, మద్దాల సువర్ణ రాజు, కమ్మిలి విజయకుమార్ న్యాయవాదులుగా వ్యవహరించారు.

### కన్నుల పండువ గా

# శివపార్వతుల కళ్యాణోత్సవం







**హిందూపురం ఫిబ్రవరి 26సూర్య న్యూస్** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శ్రీ దుర్గా పాపనానేశ్వర రఘునాథ ఆలయంలో శివరాత్రి పండుగ పురస్కరించుకొని బుధవారం శివపార్వతుల కళ్యాణోత్సవం కన్నుల పండుగ నిర్వహించారు. వేద పండితుల వేద మంత్రాల నడుమ స్వామివారికి ప్రత్యేక అలంకరణ గావించి విశేష పూజలు నిర్వహించారు. టెంపుల్ చైర్మన్ రామానందన్ ఆధ్వర్యంలో కల్యాణోత్సవం కన్నుల పండుగ గా నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణోత్సవం తిలకించడానికి విదేశాల నుండి రాష్ట్ర నలుమూలల నుండి కర్ణాటక ఆంధ్ర తమిళనాడు తదితర ప్రాంతాల నుండి భక్తులు విచ్చేసి స్వామివారి కృపకు పాతులైనరు. అనంతరం ప్రసాద విధిమయం భావించారు.

### తలకోనకు వచ్చే భక్తులకు 10 వేల మందికి భక్తులకు

# పులిహోర మజ్జిగ పెరుగన్నం మంచినీరు పంపిణీ

**చిన్నగొట్టిగల్లు ఫిబ్రవరి 26 సూర్య న్యూస్ :** తలకోనకు వచ్చే భక్తులకు పదివేల మందికి పులిహోర మజ్జిగ పెరుగన్నం మంచినీటి బాటిల్స్ పంపిణీ చేసినట్లు ఎర్ర వారి పాలెం





మండలం కూటమి ప్రభుత్వ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో తలకోనకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తలకోనకు వచ్చే భక్తులకు పదివేల మందికి పులిహోర మజ్జిగ పెరుగన్నం మంచినీటి బాటిల్స్ పంపిణీ చేసినట్లు ఎర్ర వారి పాలెంతెలుగు తమ్ముళ్లు తెలిపారు. అంతేకాకుండా చంద్రగిరి నియోజకవర్గ వర్గం మరియు దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా భక్తులకు ఆహార పదార్థాలు ఇబ్బందులు కలవకుండా పులివర్తి నాని పంపిణీ చేయడంతో నియోజకవర్గ ప్రజలు మరియు ఎర్ర వారి పాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

### శివనామ స్మరణతో మారుమోగిన

# శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం

**శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే బీవీ**
**గురుజాల లోవైభవంగా మహా శివరాత్రి ఉత్సవాలు**








**నందవరం ఫిబ్రవరి 26 సూర్య న్యూస్:** మండలంలోగురుజాల గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం శివనామస్మరణతో మార్మోగింది. ఉదయం నుండి స్వామి వారికి అభిషేకం, అకు పూజ, కుంకుమార్చన,వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సతీసమేతంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివాలయంలోని శివలింగానికి అభిషేకాలు చేశారు. ఈ మేరకు ఆలయంలో భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు .అలాగే ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివాలయంలోని శివలింగానికి అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ గారు మాట్లాడుతూ.. కోరికలు తీర్చే రామలింగేశ్వర స్వామిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముందుగా ఆలయ అధికారులు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారికి స్వాగతం పలికి, సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని అందించారు. ఎలాంటి అవాంఛనీ సంఘటనలు జరగకుండా డిఎస్పి ఉపేంద్ర బాబు, ఎస్ఐ శ్రీనివాసులు భారీ బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో టీడీపి నాయకులు, దేశాయ్ గురురాజరావ్ ,నాగరాజుగౌడ్ ,నారాయణరెడ్డి, చిన్న రాముడు ,రామకృష్ణారెడ్డి, శివారెడ్డి,కార్యకర్తలు, తాసిల్దార్ శ్రీనివాసులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### లయకారుడి కరుణా కటాక్ష వీక్షణాలు

# ప్రజలందరిపై వుండాలి

**ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)**

**విజయవాడ ఫిబ్రవరి 26 సూర్య న్యూస్** ఎమ్మెల్యే వసంత నివాసంలో ప్రత్యేక పూజలు సతీసమేతంగా హాజరైన ఎంపికేశినేని శివనాథ్ ఆ పరమశివుని ఆశీస్సులు ప్రజలందరిపై





వుండటంతోపాటు, రాష్ట్రం సుభి క్షంగా వుండేవిధంగా శివపార్వ తుల అనుగ్రహం వుండాలని కోరుకున్నట్లు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తన స్వగ్రామం ఐతవరంలోని వారి నివాసంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ఎంపి కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకి లక్ష్మీతో కలిసి హాజరైయ్యారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్–శిరీష దంపతులతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ మాజీ హెూమ్ మంత్రి వసంత నాగేశ్వరరావును కలిశారు.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**రుద్రవరం ఫిబ్రవరి 26 సూర్య న్యూస్** మండలంలోని ఆయా గ్రామాలలో బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రం రుద్రవరంలోని భాస్కర నదీశ్వర స్వామి, శ్రీ వాసాపుర వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు శివునికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అలాగే నల్లమల్ల అడవుల లోవెలసిన ఉల్లెడ ఉమామహేశ్వర స్వామి ఆలయానికి మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నియమనిష్టలతో ఉపవాసం ఉంటూ జాగారం చేయడానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు పెద్ద కంబలూరు మల్లేశ్వరుడు, నంది పల్లె నాగరాజు మహాశివరాత్రి సందర్భంగా శివాలయమును అందంగా అలంకరించి వచ్చిన భక్తుల దర్శనార్థం ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. అనంతరం పూజారి కాశీ విశ్వనాథ రెడ్డి వచ్చిన భక్తులకుప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఇందులో భాగంగా పూజారి కాశీ విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ నల్లమల అడవి ప్రాంతంలో ఎత్తైన కొండల మధ్య వెలసిన క్షేత్రం ఉల్లెడ ఉమా మహేశ్వరస్వామి ఆలయం కొండలపై నుండి వచ్చే అందమైన నీటి సెల చూడడానికి ఎంతో అద్భుతంగా ఉంటుంది ఈ



ఆలయం పురాతనమైనది ప్రతి అమావాస్య, పౌర్ణమి మరియు మహాశివరాత్రి పర్వదినాన ఆలయంలో ప్రత్యేకంగా పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పూజ కార్యక్రమంలో పాల్గొనడానికి కర్నూలు జిల్లా, నంద్యాల జిల్లా ల భక్తులు పాల్గొనివారి కోరిన కోరికలను తీర్చినందుకు తమ తలనీలాలను సమర్పించుకొని మొక్కుబడులను తీర్చుకొని



స్వామి సేవలో పాల్గొంటారని పూజారి తెలిపారు. జాగారం కొరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు కలుగొట్ల రామచంద్రారెడ్డి అన్న ప్రసాదాల వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# ఓం...శివోహం.. శంభో శంకర హర హర మహాదేవ..

**భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు**

**హొలగుంద ఫిబ్రవరి 26 సూర్య న్యూస్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాలలో గల శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతూ వైభవంగా



ఆయా దేవాలయాలలో పూజలు నిర్వహించారు. మండల కేంద్రం లోని శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయం, దక్షిణామూర్తి ఆలయం, ఈశ్వర ఆలయం, భోగేశ్వర ఆలయం, వీరభద్ర ఆలయం, శ్రీరామ్నగర్ క్యాంపు నందుగల ఈశ్వర దేవాలయంతో పాటు పలు శైవ దేవాలయాలు అన్ని మహాశివరాత్రి సందర్భంగా రంగురంగుల విద్యుత్ దీపాలు వివిధ రకాల పూలతో అంగరంగ వైభవంగా ముస్తాబై, భక్తులను ఆకట్టుకుంటూ చిన్న పెద్ద తేడా లేకుండా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి తమ మొక్కుబడులను భక్తులు తీర్చుకున్నారు. అదేవిధంగా దేవమ్మ అవ్వ దేవాలయం నందు మూడవ వార్షికోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ నిర్వాహకులు రథోత్సవాన్ని వైభవంగా శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయం వరకు రథాన్ని లాగి సందడి చేశారు. అలాగే శివరాత్రి పర్వదినం నాడు రాత్రిపూట నిర్వహించే జాగరణ కార్యక్రమంలో సైతం అన్ని శివాలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు పురాణ పఠణం, భజనలు భక్తి పాటలతో రాత్రంతా ఆయా దేవాలయాల వద్ద చిన్నారులు ముసలి ముతక మహిళలు పెద్ద ఎత్తున చేరి జాగరణ కార్యక్రమంలో దైవచింతనతో తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. ఆయా దేవాలయాల వద్ద అన్నదాన ప్రసాదాలు సైతం ఏర్పాటు చేశారు. శివరాత్రి సందర్భంగా శైవ దేవాలయాలన్నీ కూడా భక్తులతో కిటకిటలాడుతూ విశేషంగా అందంగా అందరిని అలరించాయి.

### టిడిపి బలోపేతానికి పార్టీ నాయకులు కార్యకర్తలు

# మరింత కృషి చేయాలి

**గాలివీడు మండలంలో టిడిపి కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి**

**గాలివీడు ఫిబ్రవరి 26 సూర్య న్యూస్** మండలంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి పార్టీ నాయకులు కార్యకర్తలు మరింత కృషి చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ



మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గాలివీడు మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... గాలివీడు మండలం అంటే తమకెంతో అభిమానమని గాలివీడు మండలాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానన్నారు.మండలంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలన్నారు. మండలంలోని యువతీ, యువకులు ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు పొంది తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులుగా శాశ్విత గుర్తింపు పొందాలన్నారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి మండల టిడిపి నాయకులు కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మండలంలోని పలువురు ప్రజలు తమ సమస్యల పరిష్కారార్థం మంత్రివర్యులకు వినతి పత్రాలు సమర్పించారు.ఈ సమస్యలన్నీ పరిష్కరిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు.

### మహిమాన్వితుడు ఘటిక సిద్దేశ్వరుడు...

# పురాణ ప్రాశస్త్యం కలిగిన పుణ్యక్షేత్రం

**శ్రీ శ్రీ శైలానికి దక్షిణ ముఖ ద్వారం ఘటిక సిద్దేశ్వరం**
**శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత ఘటిక సిద్దేశ్వర స్వామి దర్శనం భక్తుల పాలిట కొంగు బంగారం**
**శ్రీశ్రీశ్రీ ఘటిక సిద్దేశ్వర స్వామి వారికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్**

**ఉదయగిరి ఫిబ్రవరి 26సూర్య న్యూస్** ఉదయగిరి నియోజకవర్గంలోని సీతారాంపురం మండలం పొలం గారి పల్లె సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలోని దేవరకొండ





లోయలో సిద్దేశ్వర కోన అనే అందమైన ప్రకృతి ఒడిలో స్వయంభుగా వెలసిన శ్రీ ఇష్టకామేశ్వరి సమేత ఘటిక సిద్ధేశ్వర స్వామి ఆలయంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ శివునికి శివరాత్రిని పురస్కరించుకొని పాలాభిషే కం చేశారు. బుధవారం భక్తుల భక్తిశ్ర ద్ధల నడుమ, భక్తిశ్రద్ధలతో పురోహితుల మంత్రోచ్ఛరణల నడుమ అభిషేక కార్యక్రమం ఎమ్మెల్యే నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి కర్పూర హారతులు అందజేశారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ విశిష్టత గురించి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, ఆగస్త్యా మహర్షి తపస్సును మెచ్చి ఘుటక సమయంలో ప్రత్యక్షమై మహా ముని చేతుల మీదుగా వివాహమాడిన దంపతులే శ్రీ ఇష్టకామేశ్వరి ఘటిక సిద్దేశ్వర స్వాములు గా పిలవబడుతున్నారని అన్నారు. సిద్ధులు తపస్సు చేసిన ప్రాంతం కాబట్టి సిద్దేశ్వరం అని పేరు వచ్చిందని తెలిపారు. శ్రీశైలానికి దక్షిణ ముఖ ద్వారం ఘటిక సిద్దేశ్వరం అని శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న పుణ్యఫలం ఘటిక సిద్దేశ్వరుని దర్శించిన వస్తుందని తెలిపారు. ఎంతో ప్రాచీనం కలిగిన ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా చేసేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. ప్రకాశం జిల్లాలోని శ్రీ భైరవకోన శ్రీ ఘటిక సిద్దేశ్వరం ఉదయగిరి కోట శ్రీ రామలింగేశ్వర స్వామి శ్రీ వెంగమాంబ పేరంటాలు లను ఒక రూట్ మ్యాప్ గా తయారుచేసి, పర్యాటకులను ఆకర్షించే విధంగా రూపుదిద్ది పర్యాటక కేంద్రంగా చేస్తానని తెలిపారు. మన ప్రాంతంలో అత్యంత ప్రాచీనం కలిగిన ఘటిక సిద్దేశ్వర స్వామిని దర్శించుకోవడం పూర్వజన్మ పుణ్యఫలమని తెలిపారు. అలాగే అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. అంతకుముందు ఘటిక సిద్దేశ్వర స్వామి సమీపంలో ఉన్న దర్గా ను సందర్శించి ప్రదక్షిణ చేశారు. అనంతరం దర్గా అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అంతకుముందు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి పూర్ణాహుతితో స్వాగతం పలికారు. అనంతరం శివపార్వతుల కళ్యాణంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం మండల కన్వీనర్ కప్ప ప్రభాకర్ రాజు, మొత్తం శెట్టి వెంకటేశ్వర్లు, మధు రెడ్డి, మాలేపాటి చైతన్య, పద్మావతి దంపతులు, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, అన్నదాన సత్రం సేవకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ ముస్లింల పక్షపాతిగా ఉండాలంటే వక్ఫ్ బిల్లుపై...

# వ్యతిరేకత చూపాలి: అధ్యక్షుడు జవహార్ ఆలీ

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 26 సూర్య న్యూస్** ముస్లింల పక్షపాతిగా టీడీపీ చెప్పుకోవాలంటే వక్ఫ్ బిల్లును పార్లమెంట్లో వెనక్కు తీసుకునేలా వ్యవహరించాలని ముస్లిం అడ్వకేట్ అసోసియేషన్ (మా) కోరింది. పార్లమెంట్లో ఈ బిల్లు ఆమోదం పొందకుండా ఆపగల బలం టీడీపీ కూటమికి ఉందని అందువల్ల ముస్లిం ప్రయోజనాలు కాపాడాలని మా అధ్యక్షుడు మహమ్మద్ జవహర్ అలీ సూచించారు. బుధవారం జేఎన్టీయూ వద్ద ఉన్న మేవా ఫంక్షన్ హాల్లో మా ఆధ్వర్యంలో విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జవహర్ ఆలీ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగానికి వ్యతిరేకమని దీనికి రాష్ట్ర ప్రభుత్వం చట్టరూపం కాకుండా ఉపసంహరించేలా చేయాలని చెప్పారు. ఈ సవరణ బిల్లు వల్ల ముస్లిం ఆస్తులు, ముస్లిం సమూహం పైన తీవ్ర ప్రభావం చూపుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ సవరణల వల్ల ఒక వక్ఫ్ బోర్డులో




స్వతంత్రం తగ్గించి వాటి నిర్వహణలో కేంద్ర ప్రభుత్వ అజమాయిషి పెరగడమే కాక ఆస్తుల పరిరక్షణకు హానికరంగా మారుతాయన్నారు. ఈ బిల్లును వక్ఫ్ బోర్డుతో పాటు ముస్లిం సంఘాలు ఇతర పౌర సమాజ సంస్థలు వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణల కోసం 31 మంది ఎంపీలతో సంయుక్త పార్లమెంటు కమిటీ ఏర్పాటు (జెపీసి) వేసిందని వీరు బిల్లును సమగ్రంగా పరిశీలించి ముస్లిం పెద్దల అభిప్రాయాలను సేకరణ చేస్తారన్నారు. ఆ విధంగా ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంట్ కమిటీలో అత్యధికమంది పాలక పక్షాల వారు ఉండటం వల్ల ఈ బిల్లు వారికే అనుకూలంగా చెందే అవకాశం ఉందన్నారు. ఈ బిల్లు సవరణలు చేస్తే వక్ఫ్ ఆస్తులను భూకబ్జా, మాఫియాలు ప్రోత్సహించేందుకు అవకాశం ఉందని పలు మసీద్ కమిటీలు, స్వచ్ఛంద సంస్థలు ఆరోపించిన సంగతిని ఆయన గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుటిల ప్రయత్నాన్ని పార్లమెంటులో టీడీపీ కూటమి ప్రభుత్వం ఉపసంహరించేలా చేయాలని ఆలీ విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో మా సభ్యులు ఎస్ ఎజాజుద్దీన్, మహమ్మద్ ఇక్బాల్ ఇక్బాల్ ఆలీ, అల్తాఫ్ మహమ్మద్, మహమ్మద్ సియాజుద్దీన్, సయ్యద్ సాలార్, దీన్ తదితరులు పాల్గొన్నారు

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## మహాశివరాత్రి సందర్భంగా శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారికి

# పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి

**జిల్లా సుభిక్షంగా ఉండి అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని స్వామివారికి ప్రత్యేక పూజలు**

**రాయచోటి నియోజకవర్గంలో త్రాగు, సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం**

**రాష్ట్రంలో రాయచోటి నియోజకవర్గాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేయడం జరుగుతుంది**

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**అన్నమయ్య బ్యూరో ఫిబ్రవరి 26 సూర్య న్యూస్** మహాశివరాత్రి సందర్భంగా రాయచోటి పట్టణంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామివారికి బుధవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డి గారు పట్టు వస్త్రాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చక స్వాములు పూర్ణకుంభ స్వాగతం, వేదమంత్రోచ్ఛారణలతో మంత్రివర్యులను స్వామివారి చెంతకు తీసుకెళ్లారు. అనంతరం ఆలయ మండపంలో అర్చక స్వాములు తీర్థ ప్రసాదాలు అందించి వేదాశ్వీరచనం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాయచోటి పట్టణంలోని శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. వీరభద్ర స్వామి





ఉత్సవాలకు కర్ణాటక ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు అధిక సంఖ్యలో రావడం జరుగుతుందని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. రాయచోటి నియోజకవర్గంలో త్రాగు, సాగునీటి సమస్య పరిష్కారానికి త్వరలో శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. నా పైన ఎంత నమ్మకంతో గెలిపించిన రాయచోటి నియోజకవర్గం ప్రజల రుణం తీర్చుకునేందుకు రాయచోటి నియోజకవర్గం లోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చి దిద్దడం జరుగుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ గారు, మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రజలందరూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు. బోయే రోజులలో రాష్ట్రం సుభిక్షంగా ఉండి అన్నమయ్య జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని స్వామి, అమ్మవార్లను వేడుకున్నానన్నారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీ వీరభద్ర స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు.

---

## భక్తులతో పోటెత్తిన శైవక్షేత్రాలు ఆలయాల్లో

# మార్మోగిన శివనామస్మరణ

**ఘనంగా శివరాత్రి వేడుకలు**

**కొత్తపేట ఫిబ్రవరి 26 సూర్య న్యూస్** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం నియోజకవర్గంలో గల శైవక్షేత్రాలు ఎక్కడ చూసినా శివనామస్మరణతో మార్మోగాయి. తెల్లవారు జామున నుంచే పెద్ద ఎత్తున భక్తులు కాలువల్లో పుణ్య స్నానాలు ఆచరించారు. సమీపంలో గల శైవ క్షేత్రాలకు వెళ్లి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ముఖ్యంగా ప్రసిద్ధిగాంచిన స్వయంభూ క్షేత్రమైన కొత్తపేట మండల పరిధిలోని పలివెల శ్రీ ఉమాకొప్పేశ్వరస్వామి దేవాలయం నందు తెల్లవారుజామునుండే విశేష సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలి వచ్చి ప్రత్యేకపూజలు అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారికి అర్చకులు ప్రత్యేక అభిషేకాలు చేశారు. తెల్లవారు జామున నుండే స్వామి వారి దర్శనం కోసం శివాలయం నందు బారులు తీరారు. వేలాది సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. మరో ప్రక్క ఓం కార నాదంతో శివాలయాలు ఎక్కడికక్కడ మార్మోగాయి. భక్తులు ప్రదక్షిణలు చేస్తూ హర హర మహా దేవ శంభో శంకర అంటూ శివనామ స్మరణతో మర్మోగించారు. స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఎక్కువ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో దేవస్థానం వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూలైన్లు ద్వారా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. కొత్తపేట మండలం పలివెల గ్రామంలో వేంచేసి ఉన్న ఉమా కొప్పులింగేశ్వర స్వామివారి రథోత్సవంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు రథం ఊరేగింపును ప్రారంభించారు. ముందుగా స్వామి వారిని దర్శించుకుని ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బండారు సంజీవ్ కూటమి నాయకులు, పాల్గొన్నారు ఈ.ఓ ఆధ్వర్యంలో భక్తులకు ఏవిధమైన అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు. స్థానిక ఎస్.ఐ జి.సురేంద్ర పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు





## మహా శివరాత్రి రోజున ప్రసిద్ధి ఆలయాలను సందర్శించిన

# రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల

**ప్రజల్లో భక్తి భావం బాగా పెరిగింది ఆలయాల్లో బారులు తీరిన భక్తులు**

**రాజమహేంద్రవరం ఫిబ్రవరి 26 సూర్య న్యూస్:** ఆధ్యాత్మిక తో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ప్రజల్లో భక్తి భావం బాగా పెరిగిందని రూరల్ శాసనసభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. ఈరోజు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కడియపులంక, కడియం, మాధవ రాయుడుపాలెం గ్రామాల్లో ప్రసిద్ధి గాంచిన అభయ ఆంజనేయ స్వామి ఆలయాన్ని మరియు శివాలయాలను సందర్శించి ఎమ్మెల్యే గోరంట్ల ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ చాలామంది పెద్దల దాతృత్వంతో దేవాలయాలు నిర్మాణం చేయడంతో పాటు, పేదలకు సహాయ సహకారాలు చేసే విధంగా ముందుకు సాగుతున్నారని, పేదరికం లేని సమాజం ఉండాలని కోరుకుంటున్నారని అన్నారు. కడియపులంక గ్రామంలో 75 సంవత్సరాలుగా అభయాంజనేయ స్వామి ఉత్సవాలు మహాశివరాత్రి రోజున ఇంత ఘనంగా నిర్వహించడం అభినందనీయమని, గ్రామ అభివృద్ధిలో భాగంగా నూతన సీసీ రోడ్లు నిర్మించడం జరిగిందని రోడ్లు ఎత్తు పెరగడంతో ఆలయం కిందకు ఉందని, త్వరలోనే అభయాంజనేయ స్వామి వారి దేవాలయాన్ని పైకి కట్టి నూతన ఆలయం నిర్మించేందుకు, మీరందరూ కృషి చేయాలని, మీరందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈరోజు కడియపులంక, కడియం, మాధవరాయుడుపాలెం గ్రామాల్లో దైవ క్షేత్రాలలో ప్రజలు పెద్ద ఎత్తున బారులు తీరి శివనామస్మరణతో స్వామివారిని దర్శించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, మార్ని వాసుదేవ్, వెలుగుబంటి రఘురాం, అన్నందేవుల చంటి, మార్గాని సత్యనారాయణ, పల్లా సుబ్రహ్మణ్యం, బోడపాటి గోపి, గట్టి సుబ్బారావు, పంతం గణపతి, మల్లు పోలరాజు, ఆకుల శ్రీధర్, పుల్ల రామారావు, కర్రీ యేసియ్య, బొరుసు సుబ్రమణ్యం, గొల్లపల్లి వెంకటేశ్వరరావు, మట్ట శ్రీను, సత్తి వెంకటగిరి తదితరులు పాల్గొన్నారు.





# ప్రత్యక్ష ఎన్నికలే పరిష్కారము బాబు

**నిన్న జరిగిన మున్సిపల్ కౌన్సిల్ విదానము సిగ్గుపడాలి**

**మున్సిపాలిటీ లో పెరుకుపోయిన సమస్యలుపై చర్చ జరగాలి**

**రాయదుర్గం ఫిబ్రవరి 26 సూర్య న్యూస్ :** రాజకీయ అనుభవం లేని వారికి ప్రజా సమస్యల పైన రాజ్యాంగము పైన గాని అవగాహన లేని వారికి అధికారమిచ్చి అభివృద్ధి ఆశించడం అత్యాశ అవుతుందని ఆమ్ ఆద్మి పార్టీ జిల్లా కన్వీనర్ బి. వెంకటరమణ బాబు అభిప్రాయ పడ్డాడు. నిన్న జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశయము తీరును చూస్తే ప్రజలు నవ్వుకొంటున్నారని ప్రజా సమస్యలు పరిష్కారము కొరకు ప్రజలు మిమ్ములను ఎన్నుకొంటే సమస్యలు తీర్చకపోగా గత నాలుగు సంవత్సరములుగా అనేక సమస్యలు పట్టణములో ఉన్నాయని దానికి తోడు మీరు ఇలా సభల్లో కౌన్సిల్ నిర్వహించకుండా చేయడం సిగ్గుచేటు అన్నాడు. కనుక స్థానిక సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికలు జరపాలని ఈ ప్రత్యక్ష ఎన్నికల వలన ప్రజలు నేరుగా మంచి నాయకుణ్ణి ఎన్నుకొనేందుకు అవకాశము ఉంటుంది. ప్రజా సమస్యల పైన అవగాహన ఉన్న వారు పట్టణ అభివృద్ధి కోరుకొనేవారు యువ నాయకత్వం వస్తుందని ప్రజా సమస్యలు సర్వత్వం పరిష్కారము అవుతాయి ప్రజలు కూడా ఆ నాయకుణ్ణి సమస్యలపై అడగడానికి ఉంటుంది. ఈ ప్రత్యేక్ష ఎన్నికల కోసం ఆలోచించడం ఎంతైనా అవసరమున్నది. విజ్ఞాలునైనా ప్రజలు కూడా ఎన్నికపుడు ఓటు వేసి ముందు ఒకటికి పది సార్లు ఆలోచించి ఓటు వేసి మంచి నాయకుణ్ణి ఎన్నుకోవాలి లేదంటే అయిదు సంవత్సరాలు అనుభవించవలసి వస్తుంది అన్నారు. కావున జిల్లా కలెక్టర్ రాయదుర్గం మున్సిపల్ కౌన్సిల్ యందు జరిగిన వివధము పై స్పందించి విచరణ జరిపి కౌన్సిల్ సమావేశము ఆరోగ్యకరమైన వాతావరణం లో జరిపించి ప్రజా సమస్యలపై దృష్టి సాదించాలని బాబు కోరారు.



---

## ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలవద్ద

# సర్వం సిద్ధం

**తహసిల్దార్ అజయ్ బాబు**

**గోపాలపురం ఫిబ్రవరి 26 సూర్యన్యూస్:** నియోజకవర్గంలో నేడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సర్వం సిద్ధం చేసినట్లు, తహసీల్దార్ కే అజయ్ బాబు తెలిపారు. నియోజకవర్గంలో 6443 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. దేవరపల్లి మండలంలో 2166 మంది ఓటర్లు ఉండగా మూడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. గోపాలపురం మండలంలో 1777 మంది ఉండగా మూడు పోలింగ్ కేంద్రాలు, అలాగే నల్లజర్ల మండలంలో 2500 మంది ఓటర్లు ఉండగా నాలుగు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన కేంద్రాలకు ఎన్నికల సామగ్రితో తరలి వెళ్లారన్నారు. గ్రాడ్యుట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 35 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. కూటమి ప్రభుత్వం తరఫున పేరా బత్తుల రాజశేఖర్ పోటీ చేస్తుండగా, పిడిఎఫ్ తరపున ఎమ్మెల్సీగా వీర రాఘవులు పోటీలో నిలిచారు. మిగిలిన వారంతా స్వతంత్ర అభ్యర్థులుగా రంగంలో దిగారు. తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. పోలింగ్ ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జరుగుతుందని ఓటర్లు ఓటు వేయడానికి వచ్చినప్పుడు తమ కూడా ఎన్నికల సంఘం నిర్దేశించిన ఏదో ఒక గుర్తింపు కార్డు తో పాటు ఓటర్ స్లిప్పు తీసుకురావాలని అన్నారు.



## శివనామస్మరణతో కిటకిటలాడిన శైవ దేవాలయాలు

**ఆలూరు (రూరల్) ఫిబ్రవరి 26 సూర్య న్యూస్:** మహాశివరాత్రి సందర్భంగా ఆలూరు మండలం మరియు పట్టణంలోని శైవ క్షేత్ర దేవాలయాలు అన్నీ కూడా శివనామస్మరణతో మరియు హర హర శంభో మహాదేవ... అంటూ భక్తులతో కిటకిటలాడాయి. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల శివాలయాలలో భక్తులు చిన్నారులు మహిళలు పెద్ద ఎత్తున వచ్చి శివాలయాల యందు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. స్థానికంగా ఉన్న కోటా వీధిలోని భీమలింగేశ్వర స్వామి దేవాలయం లో ఆలూరు జూనియర్ సివిల్ జడ్జి హేమ, ఎస్సై దిలీప్ కుమార్ ఆలూరు జడ్పిటిసి ఏరూరు శేఖర్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించి, తమ మొక్కుబడులు అలాగే పట్టణంలోని జలకన్టేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు ఏర్పాటు చేయటం జరిగింది. పూలే పీడ గ్రామంలో 101 శివ లింగాలకు ప్రత్యేక పూజలను నిర్వహించి భక్తులు శివరాత్రి పర్వదినాన తరించిపోయారు. శైవ క్షేత్రాలన్నీ కిటకిటలాడుతూ ప్రత్యేక పూజ భజనలు కీర్తనలతో మారుమ్రోగాయి.




## శివరాత్రి నాడు గిరి పెద్ద కొండపై...

# సిద్ధేశ్వరుని దీపోత్సవం

**హొళగుంద ఫిబ్రవరి 26 సూర్య న్యూస్:** శివరాత్రి సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ సిద్ధేశ్వరుని ఆలయంలో ప్రధాన అర్చకులు సిద్ధయ్య స్వామి మరియు ఆలయ ధర్మకర్త రాజా పంపన్న గౌడ్, శివన్న గౌడ్, రాజా సిద్ధార్థ గౌడులు తమ కుటుంబంతో కలిసి శివరాత్రిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. అలాగే ప్రతి శివరాత్రి నాడు గ్రామంలో ఉన్న ఏనుగు ఆకారంలో ఉన్న పెద్ద కొండపై వెలసిన మేగళ సిద్ధప్పకు ప్రత్యేక పూజలు ఆలయ ధర్మకర్త రాజా పంపన్న గౌడ్ ఇంటి నుండి పూజా సామాగ్రిని గిరి (పెద్ద కొండ) పైకి బజారి ఈరణ్ణ,బజారి మల్లి,మాటసూగూర్ సిద్ధప్ప లు గిరిపై చేర్చి అక్కడ వెలసిన సిద్ధప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించి గిరిపై శాస్త్రోత్తంగా దీపారాధన వెలిగించి చుట్టుపక్కల గ్రామాల వరకు దీపం కనిపించేలా వెలుగులు చిమ్మిస్తారు. ఈ శివరాత్రి దీపోత్సవాన్ని తిలకించి భక్తులంతా పావనమై తరిస్తారు.





## ఉమాదేవి సమేత గోకర్ణేశ్వర స్వామిని

# దర్శించుకున్న విప్ ఎమ్మెల్యే శ్రీధర్

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 26 సూర్య న్యూస్:** ఓబులవారిపల్లి మండలం మండలం పరిధిలోని బొమ్మవరం కమ్మపల్లె గ్రామం నందు వెలసిన శ్రీ ఉమాదేవి సమేత గోకర్ణేశ్వర స్వామి వారి ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కి మరియు ముక్కా వరలక్ష్మి కి మేళ తాళాలతో పూర్ణకుంభంతో అర్చకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొన్నారు ఎమ్మెల్యేను మరియు వరలక్ష్మిని శాలువాతో సత్కరించి వేద పండితుల ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ చప్పిడి రమేష్ బాబు సురేష్ బాబు మాజీ సర్పంచ్ జనార్ధన్ నాయుడు మాజీ తానా ప్రెసిడెంట్ తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి వేమన కుటుంబ సభ్యులు చిన్ని రెడ్డి బిజెపి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.






---

# మన భాషను ప్రేమిద్దాం - భాషలన్నింటినీ గౌరవిద్దాం

**కృష్ణా /బ్యూరో మచిలీపట్నం ఫిబ్రవరి 26సూర్య న్యూస్ :** ప్రపంచ మాతృభాషా దినోత్సవ సందర్భంగా వెలుగు ఫౌండేషన్, తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్యల సంయుక్త ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో తెలుగుతల్లి విగ్రహానికి విశేషపూజలు జరిగాయి. కార్యక్రమంలో సాహితీ మిత్రులు అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, ఏపీఎస్ఆర్టీసీ మచిలీపట్నం డిపో మేనేజర్ పెద్దిరాజు, వెలుగు ఫౌండేషన్ బాధ్యులు చందమామ బాబు, కంచనపల్లి కృష్ణమోహనరావు, తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య బాధ్యులు మడమల రాంబాబు, అప్పినేడి పోతరాజు, అనుముకొండ వెంకటేశ్వరరావు తదితరులు హాజరై మన మాతృభాషాభివృద్ధికి సమాలోచన చేశారు. లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ ప్రపంచంలో అనేక భాషలు ఉన్నాయి,అన్ని భాషల పరిరక్షణ ద్వారా ప్రపంచం మరింత మైత్రియుతంగా మారుతుంది. మన మాతృభాషను ప్రేమిద్దాం - అన్ని భాషలనూ గౌరవిద్దాం పరిరక్షిద్దాం.. కాపాడుకుందాం.. అంటూ పిలుపునిచ్చారు. పెద్దిరాజు మాట్లాడుతూ మాతృభాషలో విద్యను అభ్యసిస్తే పిల్లలు ఏ ఇతర భాషనైనా చాలా త్వరగా నేర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. మాతృభాష మన భావోద్వేగాలను వ్యక్తపరిచే ప్రధాన మాధ్యమం అని తెలియజేశారు. చందమామ బాబు మాట్లాడుతూ భాష ద్వారా మనం మన సంప్రదాయాలని నమ్మకాలని తరతరాలకు అందించగలం. మన భాషా సంపదను పెంపొందించేందుకు పుస్తకాలు చదవాలి కథలు



కవితలు రచించాలి అన్నారు. మడమల రాంబాబు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో మాట్లాడే భాషలను సంరక్షించేందుకు ప్రభుత్వం, అనేక సంస్థలు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలన్నారు. మాతృభాషతో పాటు ఇతర భాషలను నేర్చుకుని ప్రపంచంతో అనుసంధానం కావాలన్నారు. అప్పినేడి పోతురాజు మాట్లాడుతూ 1952లో పాకిస్తాన్ ప్రభుత్వం ఉర్దూని ఏకైక అధికారభాషగా ప్రకటించినప్పుడు బంగ్లాదేశ్ ప్రజలు తమ మాతృభాష బంగ్లాకు గుర్తింపు ఇవ్వాలని నిరసనలు చేపట్టిన నేపథ్యంలో ఢాకా నగరంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల జ్ఞాపకార్థం 1999లో ఫిబ్రవరి 21ని ప్రపంచ మాతృభాషా దినోత్సవంగా యునెస్కో ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. మచిలీపట్నంలో అనేక సాంస్కృతిక సాహితీ సంస్థలు మన తెలుగు భాషకు చేస్తున్న సేవలను, కార్యక్రమాలను గురించి వివరించారు. ఈ సమావేశమందలి సమాలోచనలలో గుర్తింపబడిన మనం నిర్వర్తించవలసిన కర్తవ్యాలు: మాతృభాషలో మాట్లాడడాన్ని చదవడానికి రచన చేయడానికి ప్రోత్సహించాలి. పిల్లలకు మాతృభాషలో ప్రాథమిక విద్యను అందించాలి. భాషా సంరక్షణ కోసం ప్రభుత్వాలు విద్యాసంస్థలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలి. సాంప్రదాయ భాషలను కవిత్వాన్ని సాహిత్యాన్ని రక్షించేందుకు ప్రయత్నించాలి. భాష మన మనుగడకు పునాది. భాషను ప్రేమిద్దాం, గౌరవిద్దాం, తరతరాలకు అందిద్దాం. ఈ కార్యక్రమంలో మైత్రీ వేణుకుమార్, ఆర్ వి వసంతరావు, వరుదు నిరంజన్ రావు, డి జగ్గారావు తదితరులు హాజరై అందరికీ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జీవి రెడ్డి ఎపిసోడ్ దేనికి సంకేతం

**తెలుగుదేశం పార్టీ లొ అంతర్మధనం ... కార్యకర్తలా? అధికారులా?**

**జాకీర్ పఠాన్/సూర్య న్యూస్ ప్రత్యేక ప్రతినిధి** ప్రభువెక్కిన పల్లకి కాదోయ్ అది మోసిన బోయల్లెవరు, తాజ్ మహల్ నిర్మాణానికి రాళ్ళు మిసిన కూలీలెవరు అన్న శ్రీ శ్రీ మాటలు రాష్ట్రం లో అధికారం లొ కూటమి ప్రభుత్వ నేతల వ్యవహార శైలికి ముఖ్యం గా తెలుగు





దేశం పార్టీ పెద్దలకు సరిపోతుంది.అధికారం ఉంటే అధికారులు అంటారు,అధికారం ఉన్న లేకపోయినా కార్యకర్తలు ఉంటారన్న లాజిక్ నుమరచిపోయినట్టు ఉన్నారు.అధికారం లో లేనప్పుడు కార్యకర్తలే హీరో లు అనటం అధికారం వచ్చిన తర్వాత జీరో లుగా మారటం దేశం కార్యకర్తలకు అలవాటు గా మారింది.అయితే ఈ సారి మాత్రం తమ అధినేత తప్పక మారుతాడు అని భావించారు. వారి భ్రమలు క్రమంగా తొలిపోవటం ప్రారంభమైందని సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించారు.రాష్ట్రం లో తెలుగు దేశం పార్టీ అధికారం చేపట్టి 8నెలలు కావస్తోంది.సజావుగా సాగుతున్న పాలనలో ఆల్ ఆర్ గుడ్ అన్న ఫీలింగ్ లో ఉన్న దేశం అధిష్టానానికి ఫైబర్ నెట్ ఎండి జివీ రెడ్డి రాజీనామా ఎపిసోడ్ ఒక కుదుపు కుది పిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇటీవల రాయలసీమ జిల్లాలలోఒక మంత్రి దగ్గరకి కార్యకర్త వచ్చి అన్న ఐఏఎస్ ఆఫీసర్ కు ఫోన్ చేయండి అని చెప్పగా అయ్యో ఆయన సీనియర్ ఆఫీసర్ మన ఫోన్లు లిఫ్ట్ చేయడు, మీరు విజయవాడ ఆఫీస్ కు రండి ఓ ఎస్ డీ ద్వారా ఫోన్ చేపిస్తాను అని చెప్పడంతో ఆశ్చర్య పోవడం కార్యకర్త వంతైంది, ఇలా చెప్పుకుంటూ పోతే మంత్రికే ఫోన్ ఎత్తని అధికారులు ఇక ఎమ్మెల్యేల ఫోన్లు ఏమి ఎత్తుతారో ఆలోచించాల్సిందే, అంతే కాకుండా పలు జిల్లాలలో కలెక్టర్లు తమ పనులు చేయడం లేదని పలువురు ఎమ్మెల్యేలు మదన పడుతున్న బయటికి మాత్రం ఏమి చెప్పుకోలేక మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. గత ఐదేళ్ల ప్రభుత్వంలో ఎన్నో కష్టనష్టాలకు వ్యయప్రాసలకు ఓర్చుకున్న కార్యకర్తలను సైతం తమ పార్టీ అధికారంలోకి వచ్చింది అన్న సంతోషం క్రమేపి దూరమవుతూ వస్తోంది. దీనికి కారణం ఏమి అంటూ లోతుగా తరచి చూస్తే కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా అధికారు లు పనులు చేయటం లేదనేది ప్రధాన ఆరోపణగా కనిపిస్తుంది. దీనికి తోడు ఎప్పటిలానే నామినేటెడ్ పదవుల పార్టీలో తీవ్ర జాప్యం ఇది నేతలను కార్యకర్తలను చికాకు పరుస్తుంది. ఆయన మారాడు అని అనుకోవడం మన భ్రమ ఆయన మారడు ఆయన అధికారంలో లేనప్పుడు కార్యకర్తలు అంటారు అధికారం వచ్చిన తర్వాత ఐఏఎస్ ఆఫీసర్లు చుట్టూ ఉంటాడని అపవాదు అలాగే ఉండిపోయింది, తప్ప దానిలోంచి బయటికి వచ్చారు.అన్ అభిప్రాయం ఏ కార్యకర్తలో కనిపించడం లేదు. ముఖ్యంగా ఇటీవల శివరాత్రి మహా పర్వదినం వచ్చింది రాష్ట్రంలో శ్రీశైలం, శ్రీకాళహస్తి, కోటప్పకొండ మూడు శైవ పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ఈ శివరాత్రి సమయంలో ఈ మూడు పాలకవర్గాల తను ఏర్పాటు చేసి ఉంటే ఆ పాలకవర్గం చేతుల మీదుగా శివరాత్రి మహోత్సవాలు జరిగి ఉంటే వారు ఎంత ఆనంద పడేవారు.ఇలాంటి చిన్న చిన్న అంశాలను సైతం పట్టించుకోలేనంత బిజిగా అధినేత ఉన్నారు.అలాగే స్థానిక నామినేటెడ్ పదవులు భర్తీ అదిగో ఇదిగో అంటూనే ఇప్పటికి 8 నెలల పుణ్యకాలం కాస్త గడిచిపోయింది. అధికారం వచ్చిన ప్రతిసారి అధికారులదే పై చేయగా కనిపిస్తుదంటంతో కార్యకర్తలు నేతలు షరా మామూలే అంటూ నిరాశని స్పృలకు లోనవుతున్నారు. దీనికి తోడు వైఎస్ఆర్ ప్రభుత్వం చేపట్టిన కార్యకర్తల సంక్షేమ పథకాలతో వైకాపా కార్యకర్తలు ఐదేళ్లు ఎనలేని అధికారాన్ని చలాయించారు ఆ అధికారాన్ని సైతం తాము చెలాయించవచ్చు అని ఆశించిన తెలుగుదేశం కార్యకర్తలకు ఆశాభంగా మారింది ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో వైకాపాకు కూటమికి ఉన్న ఓట్ల తేడా సింగిల్ డిజిట్ కూటమిలో మూడు పార్టీలు ఉన్నాయి ప్రతిపక్షంలో ఒక పార్టీ నే ఉంది దీంతో ఇప్పటికే వైకాపా నేతలు కార్యకర్తలు నిరాస నిస్పృహాల నుంచి బయటకు వచ్చి పోరాట బాటను ఎంచుకునే విషయంలో సమాయత్తమవుతున్నారు. 2029లో జరిగే ఎన్నికల్లో హెూరాహెూరీగా ఉంటాయనటం అతిశక్తి కాదు అప్పటి ఎన్నికల్లో ఏ రాజకీయ సమీకరణాలు పనిచేస్తాయో ఎవరు ఎవరు జతకడతారో ఇప్పుడే చెప్పలేము. అయితే కోటి మంది సభ్యత్వం గల పార్టీ అంటూ గొప్పలు చెప్పుకుంటున్న తెలుగుదేశం పార్టీ మాత్రం కార్యకర్తలను ఆవరిస్తున్న నిరాశ ను దూరం చెయ్యటం లోవిఫలమైందని చెప్పవచ్చు.వీటిని త్వరితగతిన గుర్తించి దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందేమో, ఆ దిశగా దేశం అధినాయకత్వం అడుగులు వేస్తుందో లేదో వేచి చూడాలి మరి.

## శివ నామస్మరణతో మారుమ్రోగిన శ్రీ వాహ్నేశ్వర స్వామి శివాలయం

**వైభవంగా పంచామృత అభిషేకం, రుద్రాభిషేకం**

**బ్రహ్మ సూత్రం కలిగిన అత్యంత అరుదైన శివాలయం శ్రీ వాహ్నేశ్వర స్వామి శివాలయం**

**మనుబోలు/కొలనుకుదురు,ఫిబ్రవరి26(సూర్య న్యూస్ ప్రతినిధి)** మనుబోలు మండలంలోని కొలనుకుదురు గ్రామంలో వెలసియున్న శ్రీ వాహ్నేశ్వర స్వామి శివాలయంలో మహా శివరాత్రిని పురస్కరించుకుని బుధవారం తెల్లవారుజామున స్వామి, అమ్మవార్లకు పంచామృత అభిషేకం, రుద్రాభిషేకం పూజా కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకునేందుకు గ్రామ ప్రజలు తెల్లవారుజామున నుండే బార్లు తీరారు. చుట్టుపక్కల గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ ఎంతో ప్రాచీనమైన అత్యంత అరుదైన బ్రహ్మ సూత్రం కలిగిన శ్రీ వాహ్నేశ్వర స్వామి శివాలయం ఈ కొలనుకుదురు గ్రామంలో వెలసియుండడం గ్రామ ప్రజల అదృష్టమని, 1000 గుడిలలో ఒక గుడికి ఉండే బ్రహ్మ సూత్రం కలిగిన శివాలయం ఇక్కడ ఉండటం చాలా అదృష్టమ్మన్నారు. చోళుల కాలంలో నిర్మించిన ఈ వాహ్నేశ్వర స్వామి శివాలయాన్ని దర్శించుకుని స్వామివారి కృప కటాక్షములకు పాత్రులవుతారని ఆయన తెలిపారు. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని స్వామి వారి కళ్యాణం పల్లకి సేవ జరుగునని ఆయన తెలిపారు.





# శ్రీ వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్న శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ





**తూర్పుగోదావరి /సీతానగరం ఫిబ్రవరి 26సూర్య న్యూస్ :** మహా శివరాత్రి పర్వదినాన పట్టిసీమ లో కొలువై ఉన్న శ్రీ వీరభద్ర స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించిన ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ భక్తులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆలయ ఈవో కి తెలియజేసారు.ఆలయం వద్ద ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్న వితరణ లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే స్వామి వారి దివ్య ప్రసాదాన్ని ఆలయ ఈవో అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పై
## అవినీతి ఆరోపణలు చేస్తే ఇక సహించేది లేదు

**ధర్మ యుద్ధానికి సిద్ధమే బత్తల శ్రీనివాసులు**

**ఉదయగిరి ఫిబ్రవరి 26 సూర్య న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ రావడం ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు అదృష్టవంతులు అని బత్తల శ్రీనివాసులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కాకర్ల సురేష్ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అనే సంస్థను స్థాపించి ఉదయగిరి నియోజకవర్గం లో ఎంతోమంది పేద ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు సొంత నిధులతో చేపట్టి ఉదయగిరి ప్రజానీకం గుండెల్లో నిండిన మహానేత అని అన్నారు. ఈరోజు అమెరికాలో లగ్జరీ లైఫ్ భార్యా బిడ్డలకు సొంత వ్యాపారాలకు దూరంగా ఉంటూ, ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం రోజుకు 16 గంటలు అహర్నిశలు శ్రమిస్తున్న మన మహా నేత మన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్న పై అవినీతి ఆరోపణలు చేయడం దుర్మార్గం ఇలాంటి దుర్మార్గాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను అని అన్నారు. వైసీపీ పార్టీలో కరుడు గట్టిన దొంగ ముఠా తెలుగుదేశం పార్టీ అని చెప్పుకుంటూ మా ఎమ్మెల్యే పై అపనిందులు వేయడం సరికాదని , పద్ధతి మార్చుకోకపోతే ఉదయగిరి ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. వెమ్మడే ఉండి వెన్ను పోటు పొడిచే వాళ్ళు అంటే ఇలాంటి దొంగ ముఠాలే మీలాంటి దొంగ ముఠాలు ఎన్ని ఏకమైన నీతి నిజాయితీ ధర్మం కలిగిన మా ఉదయగిరి నియోజకవర్గం శాసనసభ్యులు కాకర్ల సురేష్ అన్నను మీరు ఏమి చేయలేరని హెచ్చరించారు.



### జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు ప్రయత్నించిన
## యువకుడి ప్రాణాలు కాపాడిన పోలీసులు

**అనంతపురం/కూడేరు ఫిబ్రవరి 26సూర్య న్యూస్** మండల పరిధిలో ని జల్లిపల్లి గ్రామానికి చెందిన రామాంజినేయులు జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు అతని స్నేహితుడైన రాము ఏ మారికు ఫోన్ లో వాట్సాప్ ద్వారా బుధవారం మధ్యాహ్నం సమాచారం పంపాడు. రాము ఏ మారికు దిక్కుతోచని పరిస్థితుల్లో తనకు పరిచయమున్న ఆత్మకూరు ఎస్బీ హెడ్ కానిస్టేబుల్ కు సదరు సమాచారం పంపగా... అతను అనంతపురం ఎస్బీ హెడ్ కానిస్టేబుల్ శీనాకు చేరవేశాడు. ఈవిషయం అనంతపురం రూరల్ సి.ఐ శేఖర్ దృష్టికి వెళ్లింది. వెంటనే బ్లూకోల్ట్ కానిస్టేబుళ్లు దేవేంద్ర, నాగేంద్రలు బయల్దేరి సాంకెతిక పరిజ్ఞానం ద్వారా సోములదొడ్డి సమీపంలో ఉన్న రామాంజినేయుల వద్దకు చేరుకున్నారు. అప్పటికే రామాంజినేయులు తన వెంట తీసికెళ్లిన టూవీలర్ టైర్ ట్యూబ్ కు తాను ధరించిన చొక్కాని కట్టి చెట్టుకు ఉరేసుకునే ప్రయత్నిస్తున్నట్లు బ్లూకోల్ట్ కానిస్టేబుళ్లు గమనించి వేంటనే ఆపి కాపాడారు. రెండు మూడు నిముషాలు ఆలస్యమయినా రామాంజినేయులు ఉరేసుకుని ప్రాణాలు పోగొట్టుకునేవాడు. జల్లిపల్లి గ్రామంలో ఇటీవలే ఇల్లు కొనుగోలుకు చేసిన అప్పులు అధికం కావడం... వాటిని తీర్చుకోలేక ఆత్మహత్యకు పాల్పడాలని ప్రయత్నం చేయడం... పోలీసులు సకాలంలో అక్కడికి వెళ్లడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. కౌన్సెలింగ్ అనంతరం రామాంజినేయులును అతని బంధువులకు అప్పగించారు.



### రమణీయం...కమనీయం
## ఆలయ విమాన గోపురానికి పాగాలంకరణ

**శివ నామస్మరణతో మార్మోగిన శ్రీశైల క్షేత్రం**

**అశేష భక్తజన వాహిని మధ్య భక్తిశ్రద్ధలతో పాగాలంకరణ, లింగోద్భవ మహన్యాస రుద్రాభిషేకం**

**నయనానందకరంగా స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం వేడుకలకు హాజరైన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, శ్రీశైలం ఎమ్మెల్యే**

**శ్రీశైలం (దేవస్థానం) ఫిబ్రవరి 26 సూర్య న్యూస్** శ్రీశైల మహాక్షేత్రంలో శ్రీ మల్లికార్జున స్వామివారికి పాగాలంకరణ ఘనంగా ముగిసింది. బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలమహాక్షేత్రంలో మహన్యాస పూర్వక రుద్రాభిషేకం లింగోద్భవం సమయంలో చీరాల వాస్తవ్యులు పృధ్వి వెంకటేశ్వర్లు ఎంతో నిష్టతో భక్తిశ్రద్ధలతో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున అమ్మవార్లను తలుచుకుంటూ స్వామివారికి పాగా చుట్టి అలంకరించారు. రోజుకు మూర చొప్పున నేత నేస్తూ 365 రోజులు పాటు తయారు చేసిన పాగాను స్వామివారికి సమర్పించి ఆలయ సాంప్రదాయబద్ధంగా పాగాను అలంకరించారు. ఈ పాగాలంకరణ ఘట్టం దాదాపు గంటన్నర పాటు జరిగింది. ఈ ఘట్టంలో భక్తులు శివనామ స్మరణతో శ్రీశైల మహా పుణ్యక్షేత్రం మారుమోగింది. అనంతరం రమణీయం... కమనీయం గా నయనానందకరంగా నాగలకట్ట సమీపంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల కల్యాణ తంతు వైభవోపేతంగా సాంప్రదాయ రీతిలో జరిగింది. అశేష భక్త జనవాహిని మధ్య కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగాయి.ఈ ఉత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ జి రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, శ్రీశైల దేవస్థానం బ్రహ్మోత్సవాల చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ ఎస్ఎస్ చంద్రశేఖర్ ఆజాద్, దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.






### భ్రమరాంబిక సమేత స్వయంభు పంచముఖ జ్యోతిస్వరూప మల్లికార్జున స్వామి వారిని
# దర్శించుకున్న కంబాల శ్రీనివాసరావు

**అన్న సమారాధన కార్యక్రమానికి 1,00,000 (లక్ష రూపాయలు) విరాళం**

**తూర్పుగోదావరి /గోకవరం ఫిబ్రవరి 26సూర్య న్యూస్:** మహా శివరాత్రి ఉత్సవాలు సందర్భంగా కోరుకొండ మండలం కనుపూరు గ్రామంలోని భ్రమరాంబిక సమేత స్వయంభు పంచముఖ జ్యోతిస్వరూప మల్లికార్జున స్వామి వారిని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు బుధవారం దర్శించుకున్నారు. తొలిత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పూలమాలతో స్వాగతం పలికి, ఘనంగా సత్కరించారు. ఆలయం వద్ద జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి 1,00,000,(లక్ష రూపాయలు) విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు కంబాల శ్రీనివాసరావు అందజేశారు. అలాగే అన్న సమారాధన వద్ద పలు పాటలతో భక్తులను రంజింపచేస్తున్న ఏడుగురు కళాకారులకు ఒక్కొక్కరికి 2,000 చొప్పున 14,000 వేలు రూపాయలు అందజేశారు. గతంలో కనుపూరు శివాలయం వద్ద వాటర్ ట్యాంక్ నిర్మాణానికి 50,000 వేలు రూపాయల విరాళాన్ని కంబాల శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైందవ ధర్మాన్ని కాపాడటం కోసం దాదాపుగా వంద గ్రామాలలోని 150 దేవాలయాల అభివృద్ధికి కోట్ల రూపాయల విరాళాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆడపడుచుల కోసం బంగారం వరలక్ష్మి కానుక, చీరలు పంపిణీ వంటి పలు విశిష్ట కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆలయాల్లో నిత్యం ధూప, నైవేద్యాలు జరగాలనే సంకల్పంతో పలు ఆలయాలకు ఉచితంగా పూజ సామాగ్రిని అందజేస్తున్నామని అన్నారు. వృద్దులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు, ఏఆధారం లేని పేదలకు ప్రతి నెల ఉచితంగా బియ్యం పంపిణీ, అలాగే ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ వంటి 14 ఉచిత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. హిందూధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మన ధర్మాన్ని రక్షించుకోవడం కోసం అందరూ కలిసి కట్టుగా నిలబడాలన్నారు.ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులుకమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

